45. ఉత్‌లు-మా-ఊహియ-ఇలైక-మినల్-కితాబి-వ-అఖి-
మిస్-సలాత. ఇన్నస్-సలాత-తన్‌హా-అనిల్-ఫహ్‌షాఇ-
వల్-మున్‌కరి-వల-జిక్-రుల్లాహి-అక్‌బరు-వల్లాహు-
యఅ్-లము-మా-తస్-నఊన్. 46. వలా-తుజాదిలూ-
అహ్‌లల్-కితాబి-ఇల్లా-బిల్లతీ-హియ-అహ్-సను-ఇల్-
లల్లజీన-జలమూ-మిన్-హుమ్-వ-ఖూలూ-ఆమన్నా-
బిల్లజీ-ఉన్-జిల-ఇలైనా-వ-ఉన్-జిల-ఇలై-కుమ్-వ-
ఇలాహునా-వ-ఇలా-హుకుమ్-వాహి-దున్-వ-నహ్‌ను-
లహూ-ముస్-లిమూన్. 47. వ-కజా-లిక-అన్-జల్నా-
ఇలైకల్-కితాబ. ఫల్లజీన-ఆతైనా-హుముల్-కితాబ-
యూమినూన-బిహీ-వ-మిన్-హాఉలాఇ-మన్-యూమిను-
బిహీ-వమా-యజ్-హదు-బి-ఆయాతినా-ఇల్లల్-కాఫి-
రూన్. 48. వమా-కున్త-తత్‌లూ-మిన్-ఖబ్-లిహీ-మిన్-
కితాబిన్-వలా-తఖుత్తు-హూ-బి-యమీనిక-ఇజల్-లర్-
తాబల్-ముబ్‌తిలూన్. 49. బల్-హువ-ఆయా-తుమ్-
బయ్యి-నాతున్-ఫీ-సుదూ-రిల్-లజీన-ఊతుల్-
ఇల్మ.వమా-యజ్-హదు-బి-ఆయా-తినా-ఇల్లజ్-
జాలిమూన్. 50. వ-ఖాలూ-లౌలా-ఉన్-జిల-అలైహి-
ఆయాతుమ్-మిర్-రబ్బిహీ. ఖుల్-ఇన్నమల్-ఆయాతు-
ఇన్-దల్లాహి.వ-ఇన్నమా-అనా-నజీ-రుమ్-ముబీన్. 51.
అవ-లమ్-యక్-ఫిహిమ్-అన్నా-అన్‌జల్నా-అలైకల్-
కితాబ-యుత్లా-అలై-హిమ్. ఇన్న-ఫీ-జాలిక-ల-రహ్-
మతన్-వ-జిక్రా-లి-ఖౌమిన్-యూమినూన్. 52. ఖుల్-
కఫా-బిల్లాహి-బైనీ-వ-బైనకున్-షహీదన్-యఅ్-లము-
మాఫిస్-సమావాతి-వల్-అర్జి. వల్లజీన-ఆమనూ-బిల్-
బాతిలి-వ-కఫరూ-బిల్లాహి-ఉలా-ఇక-హుముల్-ఖాసి-
రూన్.

اتل مآ اوحي ٢١ ٤٠٣ العنكبوت ٢٩

اُتْلُ مَآ اُوْحِيَ اِلَيْكَ مِنَ الْكِتٰبِ وَاَقِمِ الصَّلٰوةَ ؕ
اِنَّ الصَّلٰوةَ تَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ ؕ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ؕ
وَاللّٰهُ يَعْلَمُ مَا تَصْنَعُوْنَ ﴿٤٥﴾ وَلَا تُجَادِلُوْٓا اَهْلَ الْكِتٰبِ اِلَّا
بِالَّتِيْ هِيَ اَحْسَنُ ۖ اِلَّا الَّذِيْنَ ظَلَمُوْا مِنْهُمْ وَقُوْلُوْٓا اٰمَنَّا
بِالَّذِيْٓ اُنْزِلَ اِلَيْنَا وَاُنْزِلَ اِلَيْكُمْ وَاِلٰهُنَا وَاِلٰهُكُمْ وَاحِدٌ
وَّنَحْنُ لَهٗ مُسْلِمُوْنَ ﴿٤٦﴾ وَكَذٰلِكَ اَنْزَلْنَآ اِلَيْكَ الْكِتٰبَ ؕ فَالَّذِيْنَ
اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يُؤْمِنُوْنَ بِهٖ ۚ وَمِنْ هٰٓؤُلَآءِ مَنْ يُّؤْمِنُ بِهٖ ؕ وَ
مَا يَجْحَدُ بِاٰيٰتِنَآ اِلَّا الْكٰفِرُوْنَ ﴿٤٧﴾ وَمَا كُنْتَ تَتْلُوْا مِنْ قَبْلِهٖ
مِنْ كِتٰبٍ وَّلَا تَخُطُّهٗ بِيَمِيْنِكَ اِذًا لَّارْتَابَ الْمُبْطِلُوْنَ ﴿٤٨﴾
بَلْ هُوَ اٰيٰتٌۢ بَيِّنٰتٌ فِيْ صُدُوْرِ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ ؕ وَمَا يَجْحَدُ
بِاٰيٰتِنَآ اِلَّا الظّٰلِمُوْنَ ﴿٤٩﴾ وَقَالُوْا لَوْلَآ اُنْزِلَ عَلَيْهِ اٰيٰتٌ مِّنْ رَّبِّهٖ ؕ قُلْ
اِنَّمَا الْاٰيٰتُ عِنْدَ اللّٰهِ ؕ وَاِنَّمَآ اَنَا نَذِيْرٌ مُّبِيْنٌ ﴿٥٠﴾ اَوَلَمْ يَكْفِهِمْ اَنَّآ اَنْزَلْنَا
عَلَيْكَ الْكِتٰبَ يُتْلٰى عَلَيْهِمْ ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَرَحْمَةً وَّذِكْرٰى لِقَوْمٍ
يُّؤْمِنُوْنَ ﴿٥١﴾ قُلْ كَفٰى بِاللّٰهِ بَيْنِيْ وَبَيْنَكُمْ شَهِيْدًا ۚ يَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ
وَالْاَرْضِ ؕ وَالَّذِيْنَ اٰمَنُوْا بِالْبَاطِلِ وَكَفَرُوْا بِاللّٰهِ ۙ اُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ﴿٥٢﴾

منزل ٥

45. ఓ ప్రవక్త! నీకు నొసంగఁబడిన గ్రంథమును పఠించుచుండుము. నమాజును స్థిరముగ సలుపుము. నిశ్చయముగ నమాజు సిగ్గుమాలిన పనుల నుండియు అధర్మ కార్యముల నుండియు ఆటంక పఱచును. దేవునిధ్యానము చాల గొప్పది. మీరు చేయునదంతయు దేవునికి తెలియును. 46. మీరు గ్రంథము గల వారితో మంచి పద్ధతిని తప్ప (వేఱు పద్ధతిని) వాదింపకుఁడు. కాని వారిలో అన్యాయములు చేయు వారితో (వాదింప వచ్చును). "మాకు నొసంగఁబడిన దానిని మీకు నొసంగఁ బడిన దానిని మేము విశ్వసించు చున్నారము. మా దేవుఁడును మీ దేవుఁడును ఒక్కఁడే. మేము అతనికే విధేయులమై యున్నారము" అని పలుకుఁడు. 47. ఇటులే మేము నీకు గ్రంథము నొసంగితిమి. కావున మేమెవరికి గ్రంథము నొసంగి యున్నారమో వారు దానిని నమ్ము చున్నారు. ఈ మక్కా వారిలోను కొందఱు దానిని విశ్వసించు చున్నారు. (దుష్ట) అవిశ్వాసులే మా వాక్యములను తిరస్కరింతురు. 48. నీవు దీనికి పూర్వము ఏ గ్రంథమైనను చదివిన వాఁడవు కావు. ఏ గ్రంథమును నీ చేతితో వ్రాసినవాఁడవు కావు. అపుడు తప్పక ఈ అసత్య వాదులు సందేహించి యుందురు. 49. ఈ గ్రంథము, ఎవరు జ్ఞానము పొంది యున్నారో వారి హృదయములలో అనేక స్పష్టమైన సూచనలు గలదిగ నున్నది. దుర్మార్గులు దప్ప నితరులు మా వాక్యములను తిరస్కరింపరు. 50. "అతని ప్రభువు నుండి అతని వద్ద కెందులకు సూచనలు రాలేదు" అని వారు పలుకుదురు. "సూచనలు దేవుని చేతిలో నున్నవి. నేను స్పష్టముగ భయపెట్టు వాఁడను మాత్రమే" అని ఓ ప్రవక్త! పలుకుము. 51. ఏమి మేము నీకు నొసంగిన ఖురాను గ్రంథము వారికి చాలదా! అది వారికి వినిపింపఁబడు చున్నది గదా! నిశ్చయముగ నిందు విశ్వసించు జనులకు అనుగ్రహమును బోధయుఁ గలదు. 52. "నాకును మీకును మధ్య దేవుఁడే సాక్షిగ చాలును. ఆకాశములలోను భూమిలోనున్న సమస్తము ఆతనికి తెలియును. ఎవరు అసత్యమును నమ్మి దేవుని తిరస్కరించిరో వారే నష్టము పొందు వారలు" అని ఓ ప్రవక్త! పలుకుము.

53. వ-యస్-తత్-జిలూనక-బిల్-తేజాబి. వలౌ-లా-అజలుమ్-ముసమ్మల్-ల-జా-అ-హుముల్-తేజాబు-వల-యాతి-యన్న-హుమ్-బగ్-తతన్-వహుమ్-లా-యష్-ఉరూన్. 54. యస్-తత్-జిలూనక-బిల్-తేజాబి. వఇన్న-జహన్నమ-ల-ముహీ-తేతుమ్-బిల్-కాఫిరీన్. 55. యౌమ-యగ్-షా-హుముల్-అజాబు-మిన్-ఫౌఖీ-హిమ్-వ-మిన్-తహ్తి-అర్-జులి-హిమ్-వ-యఖూలు-జూఖూ-మా-కున్-తుమ్-తత్-మలూన్. 56. యా-ఇబా-దియల్ల-జీన-ఆమనూ-ఇన్న-అర్‌జీ-వాసి-తేతున్-ఫ-ఇయ్యాయ-ఫత్-బుదూన్. 57. కుల్లు-నఫ్‌సిన్-జా-ఇ-ఖేతుల్-మౌతి-సుమ్మ-ఇలైనా-తుర్-జఊన్. 58. వల్లజీన-ఆమనూ-వ-తేమిలుస్-సాలి-హాతి-ల-నుబవ్వి-అన్నహుమ్-మినల్-జన్నతి-గురఫన్-తజ్రీ-మిన్-తహ్-తిహల్-అన్-హారు-ఖాలి-దీన-ఫీహా. నిత్‌మ-అజ్‌రుల్-తేమి-లీన్. 59. అల్ల-జీన-సబరూ-వ-తేలా-రబ్బిహిమ్-యత-వక్కలూన్. 60. వక-అయ్యిమ్-మిన్-దాబ్బతిల్-లా. తహ్-మిలు-రిజ్-ఖహా-అల్లాహు-యర్-జుఖుహా-వ-ఇయ్యా-కుమ్-వహువస్-సమీ-ఉల్-తేలీమ్. 61. వల-ఇన్-సఅల్-తహుమ్-మన్-ఖల-ఖస్-సమా-వాతి-వల్-అర్‌జ-వ-సఖ్-ఖరష్-షమ్‌స-వల్-ఖమర-ల-యఖూ-లున్నల్లాహు-ఫ-అన్నా-యూఫకూన్. 62. అల్లాహు-యబ్-సుతుర్-రిజ్‌ఖ-లి-మన్-యషాఉ-మిన్-ఇబాదిహీ-వ-యఖ్-దిరు-లహూ. ఇన్నల్లాహ-బి-కుల్లి-షైఇన్-తేలీమ్. 63. వల-ఇన్-సఅల్-తహుమ్-మన్-నజ్-జల-మినస్-సమాఇ-మాఅన్-ఫ-అహ్‌యా-బిహిల్

اتل ما اوحي ٢١ ٤٠٤ العنكبوت ٢٩

وَيَسْتَعْجِلُونَكَ بِالْعَذَابِ ۚ وَلَوْلَا أَجَلٌ مُسَمًّى لَجَاءَهُمُ الْعَذَابُ
وَلَيَأْتِيَنَّهُمْ بَغْتَةً وَهُمْ لَا يَشْعُرُونَ ﴿٥٣﴾ يَسْتَعْجِلُونَكَ بِالْعَذَابِ وَ
إِنَّ جَهَنَّمَ لَمُحِيطَةٌ بِالْكَافِرِينَ ﴿٥٤﴾ يَوْمَ يَغْشَاهُمُ الْعَذَابُ مِنْ
فَوْقِهِمْ وَمِنْ تَحْتِ أَرْجُلِهِمْ وَيَقُولُ ذُوقُوا مَا كُنْتُمْ تَعْمَلُونَ ﴿٥٥﴾
يَا عِبَادِيَ الَّذِينَ آمَنُوا إِنَّ أَرْضِي وَاسِعَةٌ فَإِيَّايَ فَاعْبُدُونِ ﴿٥٦﴾
كُلُّ نَفْسٍ ذَائِقَةُ الْمَوْتِ ۖ ثُمَّ إِلَيْنَا تُرْجَعُونَ ﴿٥٧﴾ وَالَّذِينَ آمَنُوا
وَعَمِلُوا الصَّالِحَاتِ لَنُبَوِّئَنَّهُمْ مِنَ الْجَنَّةِ غُرَفًا تَجْرِي مِنْ
تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا ۚ نِعْمَ أَجْرُ الْعَامِلِينَ ﴿٥٨﴾ الَّذِينَ
صَبَرُوا وَعَلَىٰ رَبِّهِمْ يَتَوَكَّلُونَ ﴿٥٩﴾ وَكَأَيِّنْ مِنْ دَابَّةٍ لَا تَحْمِلُ
رِزْقَهَا اللَّهُ يَرْزُقُهَا وَإِيَّاكُمْ ۚ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٦٠﴾ وَلَئِنْ
سَأَلْتَهُمْ مَنْ خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ
لَيَقُولُنَّ اللَّهُ ۖ فَأَنَّىٰ يُؤْفَكُونَ ﴿٦١﴾ اللَّهُ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَشَاءُ
مِنْ عِبَادِهِ وَيَقْدِرُ لَهُ ۚ إِنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿٦٢﴾ وَلَئِنْ
سَأَلْتَهُمْ مَنْ نَزَّلَ مِنَ السَّمَاءِ مَاءً فَأَحْيَا بِهِ الْأَرْضَ مِنْ بَعْدِ
مَوْتِهَا لَيَقُولُنَّ اللَّهُ ۚ قُلِ الْحَمْدُ لِلَّهِ ۚ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ ﴿٦٣﴾ ع

منزل ٥

53. వారు (అవిశ్వాసులు) శిక్ష శీఘ్రముగ రావలెనని నిన్ను కోరుచున్నారు. ఒక గడువు నియమింపఁబడక యుండనిచో వారికి శిక్ష వచ్చి యుండును. అది వారికి తెలియ కుండనే ఆకస్మికముగ తప్పక వారికి వచ్చును. 54. వారు శిక్ష శీఘ్రముగ రావలెనని నిన్ను కోరుచున్నారు. నిశ్చయముగ నరకము అవిశ్వాసులను చుట్టుకొనును. 55. ఆ దినమున శిక్ష వారి పై నుండియు వారి క్రిందనుండియు వారిని క్రమ్ముకొనును. అపుడు దేవుఁడు (వారితో) "మీరు చేయుచున్న కర్మలను రుచి చూడుఁడు" అని పలుకును. 56. ఓ విశ్వసించిన నా దాసులారా! నా భూమి చాల విశాలమైనది. కావున మీరు నన్నే ఆరాధింపుఁడు. 57. ప్రతి ప్రాణియు చావు రుచి చూడవలసి యున్నది. పిదప మీరందఱు మా వద్దకే రావలసి యున్నది. 58. ఎవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో మేము వారికి స్వర్గములోని మేడలలో నివాసము నొసంగుదుము. వాని క్రింద కాలువలు ప్రవహించును. అందు వారు శాశ్వతముగ నుందురు. 58. ఎవరు ఓర్పు వహించి తమ ప్రభువుపై నాధారపడి యుండి సత్కార్యములు చేసియున్నారో వారి ఫలితము ఎంతయు మేలైనది! 59. ఎన్నియో జంతువులు తమ ఆహారము మోసికొని తిరుగవు. దేవుఁడు వానికిని మీకును ఆహారము నొసంగుచున్నాఁడు. అతఁడే సర్వము వినువాఁడు, ఎఱుంగువాఁడు. 60. భక్తులు తమ జన్మభూమి వదలి పోయినచో ఎట్లు ఆహారము లభించును అను చింత వారి కుండకూడదు. చూడుఁడు. జంతువులు తమ ఆహారము సేకరింపవు. అవి తమ ఆహారము మోసికొని తిరగవు. దేవుఁడు వారికి ఆహారము పెట్టుచున్నాఁడు గదా! అటులే మీకును ఆహారము నొసంగును. కావున ఆతని నమ్మినవారు చెడరు. అతఁడు సర్వము వినుచు నెఱుంగుచున్నాఁడు. కావున అతనిపైననే ఆధారపడఁదగును. 61. "ఎవఁడు ఆకాశములను భూమిని పుట్టించెను? ఎవఁడు సూర్యుని చంద్రుని పనిలో నియమించి యున్నాఁడు?" అని వారిని నీవు అడిగినచో దేవుఁడే అని వారు పలుకుదురు. ఎట్లు వారు తిరిగి పోవుచున్నారు. 62. దేవుఁడు తన దాసులలో తాను కోరు వారికి ఆహారము విశాలముగ నొసంగును. తాను కోరు వారికి మితముగ నొసంగును. నిశ్చయముగ దేవుఁడు ప్రతి విషయము తెలిసిన వాఁడు.

64. వమా-హాజే-హిల్-హయాతుద్-దున్యా-ఇల్లా-లహ్-వున్-వ-లఇబున్. వ-ఇన్నద్-దారల్-ఆఖరత-ల-హియల్-హయ-వాను-లౌ-కానూ-యత్-లమూన్. 65. ఫ-ఇజా-రకిబూ-ఫిల్-ఫుల్కి-దఔ-వుల్లాహ-ముఖ్‌లి-సీన-లహుద్-దీన.ఫ-లమ్మా-నజ్జాహుమ్-ఇలల్-బర్రి-ఇజా-హుమ్-యుష్-రికూన్. 66. లి-యక్-ఫురూ-బిమా-ఆతైనా-హుమ్-వ-లి-యత-మత్తఊ-ఫ-సౌఫ-యత్-లమూన్. 67. అవ-లమ్-యరౌ-అన్నా-జఅల్నా-హరమన్-ఆమినన్-వ-యుత-ఖత్త-వున్నాసు-మిన్-హౌలిహిమ్. అఫ-బిల్-బాతిలి-యూమినూన-వ-బి-నిఅ్-మతిల్లాహి-యక్-ఫురూన్. 68. వమన్-అజ్-లము-మిమ్మనిఫ్-తరా-అలల్లాహి-కజిబన్-ఔ-కజ్జబ-బిల్-హక్ఖి-లమ్మా-జాఅ-హూ. అలైస-ఫీ-జహన్నమ-మస్-వల్-లిల్-కాఫిరీన్. 69. వల్లజీన-జాహదూ-ఫీనా-ల-నహ్ది-యన్నహుమ్-సుబు-లనా. వ-ఇన్నల్లాహ-ల-మఅల్-ముహ్-సినీన్.

సూరతుర్రూమ్ మక్కీ, రుకూ-6, ఆయతెఁ 60

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం

1. అలిఫ్-లామ్-మీమ్. 2. గులి-బతిర్-రూము. 3. ఫీ-అద్‌నల్-అర్‌జి-వహుమ్-మిమ్-బఅ్‌ది-గల-బిహిమ్-సయగ్-లిబూన్. 4. ఫీ-బిజ్ఇ-సినీన-లిల్లాహిల్-అమ్రు-మిన్-ఖబ్లు-వ-మింబఅ్ దు-వ-యౌ-మఇజిన్-యఫ్-రహుల్-మూమినూన్. 5. బి-నస్-రిల్లాహి-యన్-సురు-మన్-యషాఉ-వహువల్-అజీజుర్-రహీమ్.

اتل مآ اوحی ۲۱ ۴۰۵ الروم ۳۰

وَمَا هٰذِهِ الْحَيٰوةُ الدُّنْيَآ اِلَّا لَهْوٌ وَّلَعِبٌ ؕ وَاِنَّ الدَّارَ الْاٰخِرَةَ
لَهِيَ الْحَيَوَانُ ۘ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ۝٦٤ فَاِذَا رَكِبُوْا فِي الْفُلْكِ دَعَوُا
اللّٰهَ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ۚ فَلَمَّا نَجّٰىهُمْ اِلَى الْبَرِّ اِذَا هُمْ
يُشْرِكُوْنَ ۝٦٥ لِيَكْفُرُوْا بِمَآ اٰتَيْنٰهُمْ ۚۙ وَلِيَتَمَتَّعُوْا ۫ فَسَوْفَ
يَعْلَمُوْنَ ۝٦٦ اَوَلَمْ يَرَوْا اَنَّا جَعَلْنَا حَرَمًا اٰمِنًا وَّيُتَخَطَّفُ النَّاسُ
مِنْ حَوْلِهِمْ ؕ اَفَبِالْبَاطِلِ يُؤْمِنُوْنَ وَبِنِعْمَةِ اللّٰهِ يَكْفُرُوْنَ ۝٦٧
وَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا اَوْ كَذَّبَ بِالْحَقِّ
لَمَّا جَآءَهٗ ؕ اَلَيْسَ فِيْ جَهَنَّمَ مَثْوًى لِّلْكٰفِرِيْنَ ۝٦٨ وَالَّذِيْنَ
جَاهَدُوْا فِيْنَا لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا ؕ وَاِنَّ اللّٰهَ لَمَعَ الْمُحْسِنِيْنَ ۝٦٩

سُوْرَةُ الرُّوْمِ مَكِّيَّةٌ وَّهِيَ سِتُّوْنَ اٰيَةً وَّسِتُّ رُكُوْعَاتٍ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝
الٓمّٓ ۝١ غُلِبَتِ الرُّوْمُ ۝٢ فِيْٓ اَدْنَى الْاَرْضِ وَهُمْ مِّنْ بَعْدِ
غَلَبِهِمْ سَيَغْلِبُوْنَ ۝٣ فِيْ بِضْعِ سِنِيْنَ ۬ؕ لِلّٰهِ الْاَمْرُ مِنْ
قَبْلُ وَمِنْ بَعْدُ ؕ وَيَوْمَئِذٍ يَّفْرَحُ الْمُؤْمِنُوْنَ ۝٤
بِنَصْرِ اللّٰهِ ؕ يَنْصُرُ مَنْ يَّشَآءُ ؕ وَهُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ ۝٥

منزل ۵

64. ఈ ఇహలోక జీవితము వినోదమును ఆటయు మాత్రమే. పరలోక జీవితమే జీవితము. వారికి తెలిసియున్నచో (అట్లు చేయరు). 65. మరల వారు నావలో నెక్కినపుడు దేవుని యందే స్వచ్ఛమైన భక్తి ఉంచి ప్రార్థింతురు. ఆ పిదప వారిని రక్షించి భూమి మీఁదకు తెచ్చినపుడే వారు దేవునికి సాటి కల్పింప సాగుదురు. 66. మేము వారికి నొసంగియున్న దానిని తిరస్కరించుటకును సౌఖ్యములు పొందుటకును (అట్లు చేయుదురు.) శీఘ్రముగానే వారు తెలిసికొందురు. 67. ఏమి మేము (మక్కాను) సురక్షితమైన శాంతి గల పురముగఁజేసినదియు, వారికి చుట్టుపట్ల నున్నవారు తఱుమఁ గొట్టఁబడు చుండుటయు వారు చూచుటలేదా! ఏమి వారు అసత్యమును నమ్ముదురా! దేవుని యనుగ్రహమును తిరస్కరింతురా! 68. దేవునిపై అసత్యము కల్పించినవాని కంటె లేదా తన వద్దకు సత్యము వచ్చినపుడు దానిని తిరస్కరించు నట్టి వాని కంటె ఎక్కుడు అన్యాయస్థుఁడెవఁడు గలఁడు? ఏమి తిరస్కరించు నట్టి వారలకు నివాసము నరకములో లేదా!

సూరతుర్రూమ్ 30 మక్కీయ 60 వాక్యములు

అమిత దయగలవాడును ప్రేమించువాడును అగు అల్లాహ్ పేర.

1. అలిఫ్-లామ్-మీమ్. 2. రోమనులు సమిపలోనున్న దేశములో ఓడిపోయిరి. 3, : 4 మఱి వారు ఓడిపోయిన పిదప శీఘ్రములోనే, కొన్ని సంవత్సరముల లోపల తిరిగివారు జయము పొందుదురు. పూర్వమును, తరువాతయును, అధికారము దేవునికే యున్నది. మఱి ఆదినమున ముసల్మానులు దేవుని సహాయమువలన సంతోషపడుదురు. 5. దేవుఁడు తాను కోరినవారికి సహాయము చేయును. మఱియు అతఁడు సర్వశక్తుఁడును, దయాళువును.

6. వత్-దల్లాహి-లాయుఖ్-లి-ఫుల్లాహు-వత్-దహూ-వలా-కిన్న-అక్-సరన్నాసి-లా-యత్-లమూన్. 7. యత్-లమూన-జాహి-రమ్-మినల్-హాయా-తిద్-దున్యా-వహుమ్-అనిల్-ఆఖి-రతి-హుమ్-గాఫిలూన్. 8. అవలమ్-యతఫక్కరూ-ఫీ-అన్-ఫుసిహిమ్-మా-ఖల-ఖల్లాహుస్-సమా-వాతి-వల్-అర్జ-వమా-బైన-హుమా-ఇల్లా-బిల్-హఖ్ఖి-వ-అజ-లిమ్-ముసమ్మా-వఇన్న-కసీ-రమ్-మినన్నాసి-బి-లిఖాఇ-రబ్బిహిమ్-లకాఫిరూన్. 9. అవలమ్-యసీరూ-ఫిల్-అర్జి-ఫ-యన్-జురూ-కైఫ-కాన-ఆఖి-బతుల్లజీన-మిన్-ఖబ్-లిహిమ్-కానూ-అషద్ద-మిన్‌హుమ్-ఖువ్వతన్-వ-అసారుల్-అర్జ-వ-అమరూహా-అక్సర-మిమ్మా అమరూహా-వ-జాఅత్-హుమ్-రుసులుహుమ్-బిల్-బయ్యి-నాతి-ఫమా-కాన ల్లాహు-లి-యజ్-లిమ-హుమ్-వలాకిన్-కానూ-అన్-ఫుసహుమ్-యజ్‌లి-మూన్. 10. సుమ్మ-కాన-ఆఖి-బతల్ల-జీన-అసా-ఉ-స్సూఆ-అన్-కజ్-జబూ-బి-ఆయా-తిల్లాహి-వకానూ-బిహా-యస్-తహ్‌జే-ఊన్. 11. అల్లాహు-యబ్-దఉల్-ఖల్‌ఖ-సుమ్మ-యుఈ-దుహూ-సుమ్మ-ఇలైహి-తుర్-జఊన్. 12. వ-యౌమ-తఖూ-ముస్-సాఅతు-యుబ్-లిసుల్-ముజ్-రిమూన్. 13. వలమ్-యకుల్-లహుమ్-మిన్-షుర-కాఇహిమ్-షుఫ-ఆఉ-వకానూ-బి-షుర-కా-ఇహిమ్-కాఫిరీన్. 14. వ-యౌమ-తఖూ-ముస్-సాఅతు-యౌమ-మఇ-జిన్-యత-ఫర్ర-ఖూన్. 15. ఫ-అమ్మల్-లజీన-ఆమనూ-వ-అమిలుస్-సాలిహాతి-ఫ-హుమ్-ఫీ-రౌ-జతిన్-యుహ్-బరూన్.

اتل ما اوحی ۲۱ ۴۰۶ الروم ۳۰

وَعْدَ اللّٰهِ ۭ لَا يُخْلِفُ اللّٰهُ وَعْدَهٗ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا
يَعْلَمُوْنَ ۝ يَعْلَمُوْنَ ظَاهِرًا مِّنَ الْحَيٰوةِ الدُّنْيَا ښ وَهُمْ عَنِ
الْاٰخِرَةِ هُمْ غٰفِلُوْنَ ۝ اَوَلَمْ يَتَفَكَّرُوْا فِيْٓ اَنْفُسِهِمْ ۣ مَا خَلَقَ اللّٰهُ
السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَآ اِلَّا بِالْحَقِّ وَاَجَلٍ مُّسَمًّى ۭ وَ
اِنَّ كَثِيْرًا مِّنَ النَّاسِ بِلِقَاۗئِ رَبِّهِمْ لَكٰفِرُوْنَ ۝ اَوَلَمْ يَسِيْرُوْا
فِي الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۭ
كَانُوْٓا اَشَدَّ مِنْهُمْ قُوَّةً وَّاَثَارُوا الْاَرْضَ وَعَمَرُوْهَآ اَكْثَرَ
مِمَّا عَمَرُوْهَا وَجَاۗءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ ۭ فَمَا كَانَ اللّٰهُ لِيَظْلِمَهُمْ
وَلٰكِنْ كَانُوْٓا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ۝ ثُمَّ كَانَ عَاقِبَةَ الَّذِيْنَ
اَسَاۗءُوا السُّوْۗآٰى اَنْ كَذَّبُوْا بِاٰيٰتِ اللّٰهِ وَكَانُوْا بِهَا يَسْتَهْزِءُوْنَ ۝ ع
اَللّٰهُ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ ثُمَّ اِلَيْهِ تُرْجَعُوْنَ ۝ وَيَوْمَ
تَقُوْمُ السَّاعَةُ يُبْلِسُ الْمُجْرِمُوْنَ ۝ وَلَمْ يَكُنْ لَّهُمْ
مِّنْ شُرَكَاۗىِٕهِمْ شُفَعٰۗؤُا وَكَانُوْا بِشُرَكَاۗىِٕهِمْ كٰفِرِيْنَ ۝
وَيَوْمَ تَقُوْمُ السَّاعَةُ يَوْمَىِٕذٍ يَّتَفَرَّقُوْنَ ۝ فَاَمَّا الَّذِيْنَ
اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَهُمْ فِيْ رَوْضَةٍ يُّحْبَرُوْنَ ۝

منزل ۵

6. దేవుఁడు వాగ్దానము చేసెను. ఆతఁడు తన వాగ్దానమునకు వ్యతిరేకము చేయఁడు. కానిప్రజలలో పెక్కుమంది యెఱుంగరు. 7. వారు ఇహలోకజీవితముయొక్క పైవిషయమును (మాత్రము) ఎఱుంగుదురు. మఱివారు పరలోకమునుగూర్చి అజాగ్రత్తగానున్నారు. 8. దేవుఁడు అకాశములను భూమిని రెంటిమధ్యనున్న వానిని వృధాగా కాక యొకనియమిత కాలము కొఱకు సృష్టించి యున్నాఁడు అనివారు తమ యాత్మలలో యోచింపలేదా! మఱి అనేకమందిజనులు తమ ప్రభువు దర్శనమును గూర్చి తిరస్కరించునట్టివారలుగలరు. 9. ఏమి వారు దేశములో సంచారముచేసి తమకు పూర్వము గడచినవారి గతియేమాయెనో వారు చూడలేదా! వారిపూర్వికులు వారికంటె బలములో నెక్కువగా నుండిరి. మఱి భూమిని బాగుగాదున్ని సేద్యముచేసిరి. మఱివారు దానిని బాగుపఱచిన దానికంటెవారి పూర్వికులు బాగుపఱచిరి. మఱియు వారియొద్దకు వారి ప్రవక్తలు సూచనలు తీసికొనివచ్చిరి. మఱిదేవుఁడు వారిపై నన్యాయము చేసిన యాతఁడుకాఁడు. కాని వారే తమ యాత్మలపై నన్యాయములు చేసికొనుచుండిరి. 10. ఆపిదప దుర్మార్గములు చేసినట్టివారిగతి వారు దేవునిసూచనలను తిరస్కరించి వాని నెగతాళి చేసినందులకు చాల చెడ్డదాయెను. 11. దేవుఁడు సృష్టిని మొదటిసారి చేయుచున్నాఁడు. మరల తిరిగిచేయును. మరల మీరందఱు ఆతని యొద్దకు తిరిగి రావలసియున్నది. 12. మఱియు తీర్పు దినమున పాపాత్ములు నిరాశ చెందుదురు. 13. మఱి వారు కల్పించుకొనియున్న విగ్రహములు వారి సిఫారసు చేయఁజాలవు. మఱి వారు తమ చిల్లర దైవములను తిరస్కరింతురు. 14. మఱియు తీర్పుదినము ఏర్పడు దినమునందు ప్రజలు తెగలు తెగలుగానై పోవుదురు. 15. కావున నెవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో వారు స్వర్గవనములలో ఆనందముగా నుందురు.

16. వ-అమ్మల్-లజీన-కఫరూ-వ-కజ్-జెబూ-బి-
ఆయాతినా-వ-లిఖా-ఇల్-ఆఖిరతి-ఫ-ఉలాఇక-ఫిల్-
తజాబి-ముహ్-జరూన్. 17. ఫ-సుబ్-హానల్లాహి-హీన-
తుమ్-సూన-వ-హీన-తుస్-బిహూన్. 19. వ-లహుల్-
హమ్దు-ఫిస్-సమావాతి-వల్-తర్జి-వ-తషీ-యన్-వ-
హీన-తుజ్-హిరూన్. 19. యుఖ్-రిజుల్-హయ్య్-మినల్-
మయ్యితి-వ-యుఖ్-రిజుల్-మయ్యిత-మినల్-హయ్యి-
వ-యుహ్-యిల్-అర్జ-బతీద-మౌతిహా వ-కజాలిక-
తుఖ్-రజూన్. 20. వ-మిన్-ఆయా-తిహీ-అన్-ఖలఖ-
కుమ్-మిన్-తురాబిన్-సుమ్మ-ఇజా-అన్-తుమ్-బష-
రున్-తన్-తషిరూన్. 21. వ-మిన్-ఆయాతిహీ-అన్-
ఖలఖ-లకుమ్-మిన్-అన్-ఫుసికుమ్-అజ్-వాజల్-లితస్-
కునూ-ఇలైహా-వ-జతల-బైనకుమ్-మవద్దతన్-వ-రహ్-
మతన్-ఇన్న-ఫీ-జాలిక, ల-ఆయాతిల్-లి-ఖౌమిన్-యత-
ఫక్కరూన్. 22. వ-మిన్-ఆయతిహీ-ఖల్-ఖుస్-సమా-
వాతి-వల్-అర్జి-వఖ్-తిలాఫు-అల్-సినతికుమ్-వ-
అల్-వానికుమ్-ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయాతిల్-లిల్-
తలిమీన్. 23. వ-మిన్-ఆయాతిహీ-మనాముకుమ్-బిల్-
లైలి-వన్-నహారి-వబ్తిగా-వుకుమ్-మిన్-ఫజ్-లిహీ-
ఇన్న-ఫీ-జాలిక-లఆయాతిల్-లి-ఖౌమిన్-యస్-మఊన్.
24. వ-మిన్-ఆయాతిహీ-యురీ-కుముల్-బర్ఖ-ఖౌఫన్-
వ-తమ-తన్-వ-యునజ్-జిలు-మినస్-సమాఇ-
మాఅన్-ఫ-యుహ్ఈ-బిహిల్-అర్జ-బతీద-మౌతిహా-
ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయాతిల్-లి-ఖౌమిన్-యత్-
ఖిలూన్.

انل ما اوحي ٢١ ٤٠٧ الروم ٣٠

وَأَمَّا الَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا وَلِقَائِ الْآخِرَةِ
فَأُولَٰئِكَ فِي الْعَذَابِ مُحْضَرُونَ ﴿١٦﴾ فَسُبْحَانَ اللَّهِ حِينَ
تُمْسُونَ وَحِينَ تُصْبِحُونَ ﴿١٧﴾ وَلَهُ الْحَمْدُ فِي السَّمٰوٰتِ
وَالْأَرْضِ وَعَشِيًّا وَحِينَ تُظْهِرُونَ ﴿١٨﴾ يُخْرِجُ الْحَيَّ مِنَ
الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ وَيُحْيِ الْأَرْضَ بَعْدَ
مَوْتِهَا ۚ وَكَذَٰلِكَ تُخْرَجُونَ ﴿١٩﴾ وَمِنْ آيٰتِهِ أَنْ خَلَقَكُمْ مِنْ
تُرَابٍ ثُمَّ إِذَا أَنْتُمْ بَشَرٌ تَنْتَشِرُونَ ﴿٢٠﴾ وَمِنْ آيٰتِهِ أَنْ خَلَقَ
لَكُمْ مِنْ أَنْفُسِكُمْ أَزْوَاجًا لِتَسْكُنُوا إِلَيْهَا وَجَعَلَ بَيْنَكُمْ
مَوَدَّةً وَرَحْمَةً ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيٰتٍ لِقَوْمٍ يَتَفَكَّرُونَ ﴿٢١﴾
وَمِنْ آيٰتِهِ خَلْقُ السَّمٰوٰتِ وَالْأَرْضِ وَاخْتِلَافُ أَلْسِنَتِكُمْ
وَأَلْوَانِكُمْ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيٰتٍ لِلْعٰلِمِينَ ﴿٢٢﴾ وَمِنْ آيٰتِهِ
مَنَامُكُمْ بِاللَّيْلِ وَالنَّهَارِ وَابْتِغَاؤُكُمْ مِنْ فَضْلِهِ ۚ إِنَّ فِي
ذَٰلِكَ لَآيٰتٍ لِقَوْمٍ يَسْمَعُونَ ﴿٢٣﴾ وَمِنْ آيٰتِهِ يُرِيكُمُ الْبَرْقَ
خَوْفًا وَطَمَعًا وَيُنَزِّلُ مِنَ السَّمَاءِ مَاءً فَيُحْيِي بِهِ الْأَرْضَ
بَعْدَ مَوْتِهَا ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيٰتٍ لِقَوْمٍ يَعْقِلُونَ ﴿٢٤﴾

منزل ٥

16. మఱెవరు అవిశ్వాసులై మావాక్యములను పరలోక దర్శనము తిరస్కరించిరో వారు శిక్షలో పట్టుపడుదురు.
17. కావున మీరు ప్రొద్దుగ్రుంకిన కాలమునందును ప్రాతఃకాలములందును దేవుని పవిత్రతను కొనియాడుఁడు. 18.
మఱియు ఆకాశములలోను భూమిలోను ఆతనికే స్తోత్రమున్నది. మఱి సాయంకాలపు సమయమునందున
ప్రొద్దువాలునపుడును దేవుని పవిత్రత కొనయాడుఁడు. 19. దేవుఁడు ప్రాణిని నిర్జీవి నుండి తీయుచున్నాఁడు. మఱి
ఆతఁడు నిర్జీవిని ప్రాణినుండి తీయుచున్నాఁడు. మఱి ఆతఁడు భూమి చచ్చిన పిదప దానికి ప్రాణము పోయుచున్నాఁడు.
మఱియు నిటులే మీరును తీయఁబడుదురు. 20. మఱి ఆతనిశక్తి సూచనలో మట్టితో మిమ్ము సృష్టించుట గలదు. ఆ
పిదప మీరు మానవులు అయి భూమిలో వ్యాపించి తిరుగుచున్నారు. 21. మఱి ఆతని శక్తి సూచనలలో మీకొఱకు
మీవంటి జతలను మీరు వారి యొద్ద సౌఖ్యము పొందుటకుఁగాను పుట్టించి మీమధ్య ప్రేమయు కనికరము
గలిగించుట గలదు. ఇందు గమనించు జనులకు గొప్ప సూచనలు గలవు. 22. మఱియు ఆతని శక్తి సూచనలలో
ఆకాశములను, భూమిని సృష్టించుటయు, మీ భాషలను, మీ రంగులనువేరుగా నగుటయు గలదు. ఇందు
బుద్ధిమంతులకు గొప్ప సూచనలు గలవు. 23. మరియు ఆతని శక్తి సూచనలలో మీరు రాత్రియందును
పగటిపూఁటయందును నిద్రపోవుటయు ఆతని యనుగ్రహమును మీరు వెదకుటయు గలదు. ఇందు వినువారికి
గొప్ప సూచనలుగలవు. 24. మఱియు ఆతని సూచనలలో ఆతఁడు మీకు భయమునకుఁగాను ఆశకుఁగాను మీకు
మెఱపును చూపుటయు ఆకాశమునుండి నీళ్ళను దింపి భూమి చచ్చిన పిదప దానికి ప్రాణము పోయుటయుఁ
గలదు. ఇందు గ్రహించునట్టి జనులకు గొప్ప సూచనలు గలవు.

25. వ-మిన్-ఆయాతిహీ-అన్-తఖూముస్-సమాఉ-వల్-
అర్‌జు-బి-అమ్-రిహీ-సుమ్మ-ఇజా-ద-తే-కుమ్-దత్-
వతమ్-మినల్-అర్‌జి-ఇజా-అన్-తుమ్-తఖ్-రుజూన్.
26. వ-లహూ-మన్-ఫిస్-సమా-వాతి-వల్-అర్‌జి-
కుల్లుల్-లహూ-ఖాని-తూన్. 27. వ-హువల్లజీ-యబ్-
దఉల్-ఖల్-ఖ సుమ్మ-యుఈ-దుహూ-వ-హువ-అహ్-
వను-తలైహి-వ-ల-హుల్-మసలుల్-అత్‌లా-ఫిస్-సమా-
వాతి-అర్‌జి-వ-హువల్-తజీ-జుల్-హకీమ్. 28. జరబ-
లకుమ్-మసలమ్-మిన్-అన్-ఫుసికుమ్-హల్-లకుమ్-
మిమ్మా-మలకత్-ఐమానుకుమ్-మిన్-షురకాఅ-ఫీమా-
రజఖ్‌నా-కుమ్-ఫ-అన్-తుమ్-ఫీహి-సవా-ఉన్-తఖా-
ఫూనహుమ్-క-ఖీ-ఫతి-కుమ్-అన్-ఫుసకుమ్-కజాలిక-ను-
ఫస్-సి-లుల్-ఆయాతి-లి-ఖౌమిన్-యత్-ఖిలూన్. 29.
బలిత్-తబ-తల్లజీన-జలమూ-అహ్-వా-అహుమ్-బిగైరి-
ఇల్-మిన్-ఫమన్-యహ్-దీ-మన్-అజల్లల్లాహువమా-
లహుమ్-మిన్-నాసి-రీన్. 30. ఫ-అఖిమ్-వజ్‌హక-లిద్దీని-
హనీ-ఫన్-ఫిత్-రతల్లా-హిల్-లతీ-ఫతే-రన్నాస-తలైహా-
లా-తబ్-దీల-లి-ఖల్-ఖిల్లా హి-జాలికద్-దీనుల్-
ఖయ్యిము-వలాకిన్న-అక్-సరన్నాసి-లా-యత్-లమూన్.
31. మునీ-బీన-ఇలైహి-వత్-తఖూ-హు-వ-అఖీ-ముస్-
సలాత-వలా-తకూనూ-మినల్-ముష్-రికీన్. 32. మినల్ల-
జీన-ఫర్రఖూ-దీనహుమ్-వ-కానూ-షియ-తన్-కుల్లు-
హిజ్-బిమ్-బిమా-లదైహిమ్-ఫరిహూన్.

اتل ما اوحي ٢١ ٤٠٨ الروم ٣٠

وَمِنْ اٰيٰتِهٖٓ اَنْ تَقُوْمَ السَّمَآءُ وَالْاَرْضُ بِاَمْرِهٖ ۭ ثُمَّ اِذَا دَعَاكُمْ
دَعْوَةً ڰ مِّنَ الْاَرْضِ ڰ اِذَآ اَنْتُمْ تَخْرُجُوْنَ ﴿٢٥﴾ وَلَهٗ مَنْ فِي
السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ كُلٌّ لَّهٗ قٰنِتُوْنَ ﴿٢٦﴾ وَهُوَ الَّذِيْ يَبْدَؤُا
الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ وَهُوَ اَهْوَنُ عَلَيْهِ ۭ وَلَهُ الْمَثَلُ الْاَعْلٰى
فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿٢٧﴾ ضَرَبَ لَكُمْ
مَّثَلًا مِّنْ اَنْفُسِكُمْ ۭ هَلْ لَّكُمْ مِّنْ مَّا مَلَكَتْ اَيْمَانُكُمْ
مِّنْ شُرَكَاۗءَ فِيْ مَا رَزَقْنٰكُمْ فَاَنْتُمْ فِيْهِ سَوَاۗءٌ تَخَافُوْنَهُمْ
كَخِيْفَتِكُمْ اَنْفُسَكُمْ ۭ كَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْقِلُوْنَ ﴿٢٨﴾
بَلِ اتَّبَعَ الَّذِيْنَ ظَلَمُوْٓا اَهْوَاۗءَهُمْ بِغَيْرِ عِلْمٍ ۚ فَمَنْ يَّهْدِيْ
مَنْ اَضَلَّ اللّٰهُ ۭ وَمَا لَهُمْ مِّنْ نّٰصِرِيْنَ ﴿٢٩﴾ فَاَقِمْ وَجْهَكَ
لِلدِّيْنِ حَنِيْفًا ۭ فِطْرَتَ اللّٰهِ الَّتِيْ فَطَرَ النَّاسَ عَلَيْهَا ۭ لَا
تَبْدِيْلَ لِخَلْقِ اللّٰهِ ۭ ذٰلِكَ الدِّيْنُ الْقَيِّمُ ڎ وَلٰكِنَّ اَكْثَرَ
النَّاسِ لَا يَعْلَمُوْنَ ﴿٣٠﴾ مُنِيْبِيْنَ اِلَيْهِ وَاتَّقُوْهُ وَاَقِيْمُوا
الصَّلٰوةَ وَلَا تَكُوْنُوْا مِنَ الْمُشْرِكِيْنَ ﴿٣١﴾ مِنَ الَّذِيْنَ فَرَّقُوْا
دِيْنَهُمْ وَكَانُوْا شِيَعًا ۭ كُلُّ حِزْبٍۢ بِمَا لَدَيْهِمْ فَرِحُوْنَ ﴿٣٢﴾

منزل ٥

25. మఱియు అతని శక్తి సూచనలలో అతని సెలవుచే ఆకాశమును భూమియు నిలిచియుండుటగలదు. మరల దేవుఁడు మిమ్ము ఒక పిలుపు పిలువఁగానే మీరు భూమినుండి లేచి బయటికి వత్తురు. 26. మఱియు ఆకాశములలోను భూమిలోనున్న సమస్తము అతనిదే, అందఱును అతనికే విధేయులైయున్నారు. 27. మఱియు అతఁడే మొట్ట మొదట సృష్టిని చేసెను. మరల ఆతఁడేతిరిగిచేయునాతఁడు. 28. దేవుఁడు మీ విషయములలోనుండి యొక విషయమును మీకుఁ (ఉదాహరణముగా) దెలుపుచున్నాఁడు. ఏమి? మేము మీకు నొసంగియున్న దానిలో మీబానిసలలో నెవరైన భాగస్థులుగలరా! మరి మీరును వారును అందు సరిసమానులై మీరు పరస్పరము భీతిగలిగియున్నట్లు వారియందు గలిగియున్నారా! ఇట్లు బుద్ధిమంతులకుఁగాను మేము సూచనలు వివరించుచున్నారము. 29. మఱి దుర్మార్గులైనట్టివారు జ్ఞానము లేక తమ కోరికలను అనుసరించియున్నారు. కావున నెవరిని దేవుఁడు మార్గమునుండి తప్పించెనో వారిని ఎవఁడు మార్గమునకు తేఁగలడు? మఱి వారికి సహాయముచేయువార లేవరును లేరు. 30. కావున మీరు అన్ని అసత్య మతములను వదలి సత్యమతమువైపున తమ ముఖములు స్థిరముగా నిలుపుఁడు. దేవుఁడు మానవులను ఏ స్వభావముపై పుట్టించియున్నాఁడో ఆ స్వభావ (శీలన) మును అనుసరింపుఁడు. దేవుఁడు చేసియున్న దానిని మార్పకుఁడు. ఇదియే స్థిరమైన సత్యమతము. కాని జనులలో పెక్కుమంది యెఱుంగరు. 31. మీరు అతని వైపునకే తిరిగి అతనికే భయపడుఁడు, మఱి నమాజు స్థిరముగా సలుపుఁడు, మఱి దేవునికి సాటి కల్పించునట్టివారితో మీరు చేరకుఁడు. 32. వారు తమ మతమును చీలికలుగాఁ జేసికొని పెక్కు తెగలుగానై పోయినట్టివారలు. ప్రతి తెగవారును తమయొద్దనున్న దానితో సంతోషపడుచున్నారు.

33. వఇజా-మస్సన్నాస-జుర్రున్-దఔ-రబ్బహుమ్-మునీ-బీన-ఇలైహి-సుమ్మ-ఇజా-అజాఖ-హుమ్-మిన్‌హు-రహ్మతన్-ఇజా-ఫరీఖుమ్-మిన్-హుమ్-బి-రబ్బిహిమ్ యుష్-రికూన్. 34. లియక్-ఫురూ-బిమా-ఆతైనా-హుమ్-ఫ-తమత్తఔ-ఫ-సౌఫ-తత్-లమూన్. 35. అమ్-అన్-జల్నా-అలైహిమ్-సుల్-తానన్-ఫ-హువ-యత-కల్లము-బిమా-కానూ-బిహీ-యుష్-రికూన. 36. వఇజా-అజఖ్-నన్నాస-రహ్-మతన్-ఫరిహూ-బిహా-వఇన్-తుసిబ్-హుమ్-సయ్యి-అతుమ్-బిమా-ఖద్దమత్-ఐదీహిమ్-ఇజా-హుమ్-యఖ్-నతూన్. 37. అవ-లమ్-యరౌ-అన్నల్లాహ-యబ్-సుతుర్-రిజ్ఖ-లి-మన్-యషాఉ-వ-యఖ్‌దిరు-ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయాతిల్-లి-ఖౌమిన్-యూమినూన్. 38. ఫ-ఆతి-జల్-ఖుర్బా-హఖ్‌ఖహూ-వల్-మిస్-కీన-వబ్-నస్-సబీలి-జాలిక-ఖైరుల్-లిల్ల-జీన-యురీదూన-వజ్-హల్లాహి-వ-ఉలా-ఇక-హుముల్-ముఫ్-లిహూన్. 39. వమా-ఆతైతుమ్-మిర్-రిబల్‌లి-యర్‌బువ-ఫీ-అమ్-వాలిన్నాసి-ఫలా-యర్‌బూ-ఇన్-దల్లాహి-వమా-ఆతైతుమ్-మిన్-జకాతిన్‌తురీదూన-వజ్-హల్లాహి-ఫఉ-లాఇక-హుముల్-ముజ్-ఇఫూన్. 40. అల్లా-హుల్లజీ-ఖలఖ-కుమ్-సుమమ్-రజఖ-కుమ్-సుమ్మ-యుమీ-తుకుమ్-సుమ్మ-యుహ్-యీకుమ్-హల్-మిన్-షుర-కాఇ-కుమ్-మన్-యఫ్-అలు-మిన్-జాలికుమ్-మిన్-షైఇన్-సుబ్ హానహూ-వతఆలాఅమ్మాయుష్‌రి-కూన్. 41. జహరల్-ఫసాదు-ఫిల్-బర్రి-వల్-బహ్‌రి-బిమా-కసబత్-ఐదిన్నాసి-లి-యుజీ-ఖహుమ్-బఅ్-జల్లజీ-అమిలూ-లఅల్లహుమ్-యర్-జిఊన్.



وَاِذَا مَسَّ النَّاسَ ضُرٌّ دَعَوْا رَبَّهُمْ مُّنِيْبِيْنَ اِلَيْهِ ثُمَّ اِذَآ
اَذَاقَهُمْ مِّنْهُ رَحْمَةً اِذَا فَرِيْقٌ مِّنْهُمْ بِرَبِّهِمْ يُشْرِكُوْنَ ﴿٣٣﴾ لِيَكْفُرُوْا
بِمَآ اٰتَيْنٰهُمْ فَتَمَتَّعُوْا فَسَوْفَ تَعْلَمُوْنَ ﴿٣٤﴾ اَمْ اَنْزَلْنَا عَلَيْهِمْ سُلْطٰنًا
فَهُوَ يَتَكَلَّمُ بِمَا كَانُوْا بِهٖ يُشْرِكُوْنَ ﴿٣٥﴾ وَاِذَآ اَذَقْنَا النَّاسَ رَحْمَةً فَرِحُوْا
بِهَا وَاِنْ تُصِبْهُمْ سَيِّئَةٌ بِمَا قَدَّمَتْ اَيْدِيْهِمْ اِذَا هُمْ يَقْنَطُوْنَ ﴿٣٦﴾
اَوَلَمْ يَرَوْا اَنَّ اللّٰهَ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ وَيَقْدِرُ اِنَّ فِيْ
ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٣٧﴾ فَاٰتِ ذَا الْقُرْبٰى حَقَّهٗ وَ
الْمِسْكِيْنَ وَابْنَ السَّبِيْلِ ذٰلِكَ خَيْرٌ لِّلَّذِيْنَ يُرِيْدُوْنَ وَجْهَ
اللّٰهِ وَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿٣٨﴾ وَمَآ اٰتَيْتُمْ مِّنْ رِّبًا لِّيَرْبُوَا
فِيْٓ اَمْوَالِ النَّاسِ فَلَا يَرْبُوْا عِنْدَ اللّٰهِ وَمَآ اٰتَيْتُمْ مِّنْ زَكٰوةٍ
تُرِيْدُوْنَ وَجْهَ اللّٰهِ فَاُولٰٓئِكَ هُمُ الْمُضْعِفُوْنَ ﴿٣٩﴾ اَللّٰهُ الَّذِيْ
خَلَقَكُمْ ثُمَّ رَزَقَكُمْ ثُمَّ يُمِيْتُكُمْ ثُمَّ يُحْيِيْكُمْ هَلْ مِنْ
شُرَكَآئِكُمْ مَّنْ يَّفْعَلُ مِنْ ذٰلِكُمْ مِّنْ شَيْءٍ سُبْحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا
يُشْرِكُوْنَ ﴿٤٠﴾ ظَهَرَ الْفَسَادُ فِي الْبَرِّ وَالْبَحْرِ بِمَا كَسَبَتْ اَيْدِي
النَّاسِ لِيُذِيْقَهُمْ بَعْضَ الَّذِيْ عَمِلُوْا لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ﴿٤١﴾

منزل ٥

33. మఱియు జనులకు ఏదైన కష్టము వచ్చినపుడు తమప్రభువువైపునకు తిరిగి ఆతనినేవేఁడుకొందురు. మరల దేవుఁడు తనయొద్దనుండి వారికి అనుగ్రహము వేసినచో అపుడే వారిలో కొందఱు తమప్రభువునకు సాటికల్పింప సాగుదురు. 34. మేమువారికి నొసంగియున్న దానికి కృతఘ్నత చూపుదురు. సరే మీరు సౌఖ్యములు అనుభవింపుఁడు. శీఘ్రములోనే మీరు తెలిసికొనఁగలరు. 35. ఏమి మేమువారి నేదైన ప్రమాణము (సనదు) పంపియున్నారమా! అది దేవునికి సాటి కల్పింపుఁడుఅని వారితో పలుకుచున్నదా! 36. మఱియు మేము జనులకు అనుగ్రహము చేసినచో వారు దానివలన చాల సంతోషపడుదురు. మఱివారు తమచేతులార ముందుగానే చేసికొని యున్న కర్మలకు బదులుగా వారకేదైన కీడుగలిగినచో అపుడేవారు నిరాశచెందుదురు. 37. ఏమి దేవుఁడు తానుకోరిన వారికి విశాలముగా ఆహారము నొసంగుటను తానుకోరిన వారికి మితముగా నొసంగుటను వారుచూచుట లేదా! విశ్వసించునట్టి జనులకు నిశ్చయముగా నిందు సూచనలు గలవు. 38. మఱి నీవు బంధుత్వము గలవానికి వానిహక్కు నియ్యుము. మఱియు నిఱుపేదలకును బాటసారులకును నొసంగుము. ఎవరు దేవుని ప్రియమును కోరుచున్నారో వారికి నిదిచాలమేలైనది. మఱియిట్టివారలే మేలు పొందువారలు. 39. మఱియు ప్రజల సొత్తులో కలిసి వృద్ధిపొందవలెనని మీరు ఒసంగునట్టిది దేవునియొద్ద వృద్ధి పొందరు. మఱిమీరు దేవుని ప్రీతికోరి యొసంగు జకాతు (ధనము)ను దేవుని యొద్ద వృద్ధిపొందించినవారలు అగుదురు. 40. ఆ దేవుఁడే మిమ్ము పుట్టించెను. మరల మీకాహారము నొసంగెను. మరల మిమ్ముచంపును. మరలమిమ్ము బ్రతికించును. మీరు దేవుని సాటిగకల్పించుకొన్న చిల్లర దైవములలో నేదైన ఈపనులలో నేదైనచేయఁగలవా! వారు కల్పించుసాటినుండి ఆతఁడు చాలపవిత్రుఁడు అధికుఁడుగానున్నాఁడు. 41. జనులు చేసిన (పాప) కార్యముల వలన భూమిలోను సముద్రములోను చెడుగు వ్యాపించినది. వారు చేసియున్న కొన్ని కర్మలరుచి వారికి చూపింపవలెను. అనియు వారు బహుశః తమపాపములను మానుకొనుదురు. కాఁబోలు అనియు (చెడుగు వ్యాపించియున్నది).

42. ఖుల్-సీరూ-ఫిల్-అర్జి-ఫన్-జురూ-కైఫ-కాన-ఆఖి-బతుల్-లజీన-మిన్-ఖబ్లు-కాన-అక్-సరు-హుమ్-ముష్-రికీన్. 43. ఫ-అఖీమ్-వజ్-హక-లిద్-దీనిల్-ఖయ్యిమి-మిన్-ఖబ్లి-అన్-యాతియ-యౌముల్-లామరద్ద-లహూ-మినల్లాహి-యౌమఇజిన్-యస్-సద్ద-ఊన్. 44. మన్-కఫర-ఫ-అలైహి-కుఫ్-రుహూ-వమన్-అమిల-సాలి-హన్-ఫ-లి-అన్-ఫుసిహిమ్-యమ్-హదూన్. 45. లియజ్-జియల్ల-జీన-ఆమనూ-వ-ఆమిలుస్-సాలిహాతి-మిన్-ఫజ్-లిహీ-ఇన్నహూ లా-యుహిబ్బుల్-కాఫిరీన్. 46. వ-మిన్-ఆయాతిహీ-అన్-యుర్-సి-లర్-రియాహ-ముబష్షి-రాతిన్వ-లి-యుజీఖకుమ్-మిన్-రహ్-మతిహీ-వలి-తజ్-రియల్-ఫుల్కు-బి-అమ్-రిహీ-వలి-తబ్-తగూ-మిన్-ఫజ్-లిహీ-వ-ల-అల్లకుమ్-తష్-కురూన్. 47. వల-ఖద్-అర్-సల్నా-మిన్-ఖబ్-లిక-రుసు-లన్-ఇలా-ఖౌమిహిమ్-ఫజాఊ-హుమ్-బిల్-బయ్యినాతి-ఫన్-తఖమ్నా-మినల్లజీన-అజ్-రమూ-వ-కాన-హఖ్-ఖన్-అలైనా-నస్-రుల్-మూమినీన్. 48. అల్లాహుల్లజీ-యుర్-సిలుర్-రియాహ-ఫతుసీరు-సహా బన్-ఫ-యబ్-సుతుహూ-ఫిస్-సమాఇ-కైఫ-యషాఉ-వ-యజ్-అలుహూ-కిసఫన్-ఫ-తరల్-వదఖ-యఖ్-రుజు-మిన్-ఖిలా-లిహీ-ఫ-ఇజా-అసాబ-బిహీ-మన్-యషాఉ-మిన్-ఇబాదిహీ-ఇజా-హుమ్-యస్-తబ్-షిరూన్. 49. వ-ఇన్కానూ-మిన్-ఖబ్లి-అన్-యునజ్-జల-అలైహిమ్-మిన్ఖబ్-లిహీ-లముబ్లిసీన్.



قُلْ سِيْرُوْا فِي الْاَرْضِ فَانْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِيْنَ
مِنْ قَبْلُ كَانَ اَكْثَرُهُمْ مُّشْرِكِيْنَ ٤٢ فَاَقِمْ وَجْهَكَ لِلدِّيْنِ
الْقَيِّمِ مِنْ قَبْلِ اَنْ يَّاْتِيَ يَوْمٌ لَّا مَرَدَّ لَهٗ مِنَ اللّٰهِ يَوْمَىِٕذٍ
يَّصَّدَّعُوْنَ ٤٣ مَنْ كَفَرَ فَعَلَيْهِ كُفْرُهٗ وَمَنْ عَمِلَ صَالِحًا
فَلِاَنْفُسِهِمْ يَمْهَدُوْنَ ٤٤ لِيَجْزِيَ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ مِنْ فَضْلِهٖ اِنَّهٗ لَا يُحِبُّ الْكٰفِرِيْنَ ٤٥ وَمِنْ اٰيٰتِهٖۤ
اَنْ يُّرْسِلَ الرِّيَاحَ مُبَشِّرٰتٍ وَّلِيُذِيْقَكُمْ مِّنْ رَّحْمَتِهٖ وَلِتَجْرِيَ
الْفُلْكُ بِاَمْرِهٖ وَلِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ٤٦ وَ
لَقَدْ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ رُسُلًا اِلٰى قَوْمِهِمْ فَجَآءُوْهُمْ
بِالْبَيِّنٰتِ فَانْتَقَمْنَا مِنَ الَّذِيْنَ اَجْرَمُوْا وَكَانَ حَقًّا
عَلَيْنَا نَصْرُ الْمُؤْمِنِيْنَ ٤٧ اَللّٰهُ الَّذِيْ يُرْسِلُ الرِّيٰحَ
فَتُثِيْرُ سَحَابًا فَيَبْسُطُهٗ فِي السَّمَآءِ كَيْفَ يَشَآءُ وَيَجْعَلُهٗ
كِسَفًا فَتَرَى الْوَدْقَ يَخْرُجُ مِنْ خِلٰلِهٖ فَاِذَآ اَصَابَ بِهٖ
مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖٓ اِذَا هُمْ يَسْتَبْشِرُوْنَ ٤٨ وَاِنْ
كَانُوْا مِنْ قَبْلِ اَنْ يُّنَزَّلَ عَلَيْهِمْ مِّنْ قَبْلِهٖ لَمُبْلِسِيْنَ ٤٩



42. భూమిలో సంచారముచేసి పూర్వము గడచిన వారిగతియేమాయెనో చూడుఁడు. వారిలో పెక్కుమంది దేవునికి సాటికల్పించు చుండిరి అని ఓ ప్రవక్త! పలుకుము. 43. కావున ఏదినము దేవునినుండి రద్దుకానేరదో ఆదినము రాకమునుపే నీవు నీముఖమును సత్యమతము వైపున స్థిరముగానుంచుము. ఆదినము ప్రజలు వేర్వేఱుగానై పోవుదురు. 44. ఎవఁడు తిరస్కరించునో వానిపైననే వాని తిరస్కారము పడును. మఱెవరు సత్కార్యములు చేయుదురో వారు తమ కొఱకు సవరించు కొనుచున్నారు. 45. ఎవరు విశ్వసించి సత్కార్యములు చేయుదురో దేవుఁడు తన అనుగ్రహముచే వారికి మంచి ఫలితము నొసంగును. నిశ్చయముగా దేవుఁడు తిరస్కరించు వారిని ప్రేమింపఁడు. 46. మఱియు దేవుని శక్తిసూచనలలో అతఁడు గాలులను సంతోషము కలిగించునవిగాఁజేసి పంపుట గలదు. మఱియు వానిని పంపునది తన అనుగ్రహము యొక్క రుచిని మీకు చూపుటకును, అతని సెలవుచే నావలు నడచుటకును,మఱి మీరు అతని అనుగ్రహము వెదకుటకును, మఱి మీరు కృతజ్ఞత సలుపుటకును. మఱియు నీకు పూర్వము జనులయొద్దకు వారి ప్రవక్తలను పంపితిమి. కావున ప్రవక్తలు సూచనలు తీసికొని వారియొద్దకు వచ్చిరి. ఆ పిదప ఏ జనులు పాపములుచేసిరో మేము వారిని శిక్షించితిమి. మఱి విశ్వాసులకు సహాయముచేయుట మావిధియైయున్నది. 48. దేవుఁడే వాయువులను పంపుచున్నాఁడు. మరల అవి మేఘములను ఎత్తుచున్నవి. మరల అతఁడు తాను కోరినట్లు ఆకాశములో వానిని వ్యాపింపఁజేయుచున్నాఁడు. మఱియు వానిని తునకలు తునుకలుగాఁజేసి వేయుచున్నాఁడు. ఆ పిదప నీవు దానినుండి వర్షమువచ్చుట చూచెదవు. ఆ పిదప ఆ వర్షమును తన దాసులలో తాను కోరినవారికి నందఁజేయఁగానే వారు ఆనందింపసాగుదురు. 49. మఱి వారిపై వాన రాకమునుపు వారు ఆశ వదలియుండిరి.

50. ఫన్‌జుర్‌ఇలా-ఆసారి-రహ్-మతిల్లాహి-కైఫ-యుహ్-
యిల్-అర్‌జ-బత్‌ద-మౌతిహా-ఇన్న-జాలిక-లముహ్-
యిల్-మౌతా-వ-హువ-తలా-కుల్లి-షైఇన్-ఖదీర్. 51.
వలఇన్-అర్-సల్నా-రీహన్-ఫ-రఔహు-ముస్-ఫర్రల్-ల-
జల్లూ-మింబత్-దిహీ-యక్-ఫురూన్. 52. ఫ-ఇన్నక-లా-
తుస్-మిఉల్-మౌతా-వలా-తుస్-మిఉస్-సుమ్మద్-
దుఆఅ-ఇజా-వల్లౌ-ముద్-బిరీన్. 53. వమా-అన్త-బి-
హాదిల్-ఉమ్‌యి-తన్-జలాలతిహిమ్-ఇన్-తుస్-మిఉ-
ఇల్లా-మన్-యూమిను-బి-ఆయాతినా-ఫహుమ్-ముస్-
లిమూన్. 54. అల్లా-హుల్లజీ-ఖలఖ-కుమ్-మిన్-జుత్-
ఫిన్-సుమ్మ-జతల-మింబత్‌ది-జుత్-ఫిన్-ఖువ్వతన్-
సుమ్మ-జఅల-మింబత్‌ది ఖువ్వతిన్-జుత్-ఫన్-వ-
షైబతన్-యఖ్-లుఖు-మా-యషాఉ-వహువల్-
తలీముల్-ఖదీర్. 55. వ-యౌమ-తఖూముస్-సాతతు-
యుఖ్-సిముల్-ముజ్-రిమూన-మా-లబిసూ-గైర-
సాఅతిన్-కజాలిక-కానూ-యూఫకూన్. 56. వ-ఖాలల్-
లజీన-ఊతుల్-ఇల్మ-వల్. ఈమాన-లఖద్-లబిస్‌తుమ్-
ఫీకితాబిల్లాహి-ఇలాయౌమిల్-బత్‌సి-ఫహాజాయౌముల్-
బత్‌సి-వలాకిన్న-కుమ్-కున్‌తుమ్-లా తత్‌లమూన్. 57.
ఫ-యౌ-మఇ-జిల్-లాయన్-ఫఉల్-లజీన-జలమూ-
మత్‌జి-రతుహుమ్-వలా-హుమ్-యుస్-తత్-తబూన్. 58.
వలఖద్-జరబ్నా-లిన్నాసి-ఫీ-హాజల్-ఖుర్-ఆని-మిన్-
కుల్లి-మసలిన్-వ-ల-ఇన్-జీతహుమ్-బి-ఆయతిల్-ల-
యఖూ-లన్నల్-లజీన-కఫరూ-ఇన్-అన్‌తుమ్-ఇల్లా-
ముబ్-తిలూన్.



فَانْظُرْ اِلٰٓى اٰثٰرِ رَحْمَتِ اللّٰهِ كَيْفَ يُحْيِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا ؕ
اِنَّ ذٰلِكَ لَمُحْيِ الْمَوْتٰى ۚ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿٥٠﴾ وَلَئِنْ
اَرْسَلْنَا رِيْحًا فَرَاَوْهُ مُصْفَرًّا لَّظَلُّوْا مِنْۢ بَعْدِهٖ يَكْفُرُوْنَ ﴿٥١﴾ فَاِنَّكَ
لَا تُسْمِعُ الْمَوْتٰى وَلَا تُسْمِعُ الصُّمَّ الدُّعَآءَ اِذَا وَلَّوْا مُدْبِرِيْنَ ﴿٥٢﴾
وَمَآ اَنْتَ بِهٰدِ الْعُمْيِ عَنْ ضَلٰلَتِهِمْ ؕ اِنْ تُسْمِعُ اِلَّا مَنْ يُّؤْمِنُ
بِاٰيٰتِنَا فَهُمْ مُّسْلِمُوْنَ ﴿٥٣﴾ ع اَللّٰهُ الَّذِيْ خَلَقَكُمْ مِّنْ ضُعْفٍ
ثُمَّ جَعَلَ مِنْۢ بَعْدِ ضُعْفٍ قُوَّةً ثُمَّ جَعَلَ مِنْۢ بَعْدِ قُوَّةٍ
ضُعْفًا وَّشَيْبَةً ؕ يَخْلُقُ مَا يَشَآءُ ۚ وَهُوَ الْعَلِيْمُ الْقَدِيْرُ ﴿٥٤﴾
وَيَوْمَ تَقُوْمُ السَّاعَةُ يُقْسِمُ الْمُجْرِمُوْنَ ۙ مَا لَبِثُوْا غَيْرَ سَاعَةٍ ؕ
كَذٰلِكَ كَانُوْا يُؤْفَكُوْنَ ﴿٥٥﴾ وَقَالَ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ وَ
الْاِيْمَانَ لَقَدْ لَبِثْتُمْ فِيْ كِتٰبِ اللّٰهِ اِلٰى يَوْمِ الْبَعْثِ ۫ فَهٰذَا
يَوْمُ الْبَعْثِ وَلٰكِنَّكُمْ كُنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿٥٦﴾ فَيَوْمَئِذٍ لَّا يَنْفَعُ
الَّذِيْنَ ظَلَمُوْا مَعْذِرَتُهُمْ وَلَا هُمْ يُسْتَعْتَبُوْنَ ﴿٥٧﴾ وَلَقَدْ
ضَرَبْنَا لِلنَّاسِ فِيْ هٰذَا الْقُرْاٰنِ مِنْ كُلِّ مَثَلٍ ؕ وَلَئِنْ جِئْتَهُمْ
بِاٰيَةٍ لَّيَقُوْلَنَّ الَّذِيْنَ كَفَرُوْٓا اِنْ اَنْتُمْ اِلَّا مُبْطِلُوْنَ ﴿٥٨﴾

ع ٥ قرء حفص بضم الضاد وفتحها فی ثلاثتها لکن الضم مختار

منزل ۵

50. దేవుని అనుగ్రహము యొక్క చిహ్నములను చూడుము! ఎట్లు భూమిని చచ్చిపోయిన పిదప దానిని బ్రతికించెనో
నిశ్చయముగా అతఁడే చచ్చినవారినిసజీవులుగఁజేయును. మఱియుఅతఁడు ప్రతిదాని పైశక్తిగలవాఁడు. 51. మఱియు
మేము మఱొక గాలిని పంపిన వారు పంటను పసుపురంగుగలదిగా నగుటకు చూచిన పిదప వారు కృతఘ్నుత
చేయసాగుదురు. 52. కావున నీవు మృతులను వినిపించఁజాలవు. మఱి నీవు పిలుచునపుడు వెన్నిచ్చి పోవునట్టి
చెవిటివారికి వినిపింపఁజాలవు. 53. మఱి నీవు గ్రుడ్డివారిని వారి తప్పుమార్గమునుండి మరలింపఁజాలవు. ఎవరు
మావాక్యములను విశ్వసించి విధేయులైయున్నారో వారికి మాత్రము నీవు వినిపింపఁగలవు. 54. దేవుఁడే మిమ్ము
బలహీనస్థితిలో పుట్టించెను. మరల బలహీనత తరువాత మీకు బలము నొసంగెను. మరల బలము తరువాత
బలహీనతయును ముసలిదనమును చేసెను. అతఁడు తాను కోరునది పుట్టించును. మఱియు అతఁడే సర్వజ్ఞుఁడును
సర్వశక్తుఁడును, 55. మఱియు పునరుత్థాన దినమునందు పాపాత్ములు తాము ఒక్క గడియకంటె
నెక్కుడుకాలముండలేదు అని ప్రమాణము చేయుదురు. ఇటులే వారు తిరిగిపోవుచుండిరి. 56. మఱియు నెవరికి
జ్ఞానమును విశ్వాసమునుఒసంగఁబడియుండెనో వారు దేవుని వ్రాత ననుసరించి మీరు పునరుత్థానదినమువఱకు
నుంటిరి. కావున అదియే పునరుత్థాన (ఖియామతు) దినము. కాని మీరు నమ్మకయుంటిరి అని పలుకుదురు. 57.
మఱి ఆ దినమున పాపాత్ములకు వారి క్షమాపణకోరుట వారికి లాభమియ్యదు. మఱి వారితో "మీరు క్షమాపణ
కోరుఁడు" అని చెప్పఁబడదు. 58. మఱియు మేము ఈ ఖురానులో జనులకుఁగాను ప్రతివిధమైనవిషయము
పలికియున్నారము. మఱి నీవు వారియొద్దకు నేదైన ఒక సూచన తెచ్చినను వారిలోని అవిశ్వాసులు "మీరందఱు
అసత్యములుకల్పించుచున్నారు" అని పలుకుదురు.

59. కజాలిక-యత్-బఉల్లాహు-తలా-ఖులూ-బిల్లజీన-లా-
యత్-లమూన్. 60. ఫస్-బిర్-ఇన్నవత్-దల్లాహి-హఖ్-
ఖున్-వలా-యస్-తఖిఫ్-ఫన్న-కల్-లజీన-లా-
యూఖీనూన్.

**సూరతుల్ లుఖ్‌మాన్-మక్కీ, రుకూ-4, ఆయతె( 34**

బిస్మిల్లా-హిఋహ్మా-నిఋహీమ్.

1. అలిఫ్-లామ్-మీమ్. 2. తిల్‌క-ఆయాతుల్-కితాబిల్-
హకీమ్. 3. హుదన్-వరహ్మ-తతల్-లిల్-ముహ్-సి-నీన్.
4. అల్లజీన-యుఖీ-మూనస్-సలా-త-వ-యూతూనజ్-
జకాత-వహుమ్-బిల్-ఆఖిరతి-హుమ్-యూఖినూన్. 5.
ఉలా-ఇక-తలా-హుదమ్-మిర్-రబ్బిహిమ్-వ-ఉలాఇక-
హుముల్-ముఫ్-లిహూన్. 6. వ-మినన్-నాసి-మన్-యష్-
తరీ-లహ్-వల్-హదీసి-లి-యుజిల్ల-తన్-సబీలిల్లాహి-
బిగైరి-ఇల్-మిన్-వ-యత్-తఖిజహా-హుజువన్-ఉలాఇక-
లహుమ్-అజాబుమ్-ముహీన్. 7. వఇజా-తుత్‌లా-అలైహి-
ఆయాతునా-వల్లా-ముస్-తక్-బిరన్-కఅల్-లమ్-యస్-
మత్‌హా-కఅన్న-ఫీ-ఉజు-నైహి-వఖ్-రన్-ఫ-బష్-షిర్‌హు-
బి-అజాబిన్-అలీమ్. 8. ఇన్నల్లజీన-ఆమనూ-వ-అమి-
లుస్-సాలిహాతి-లహుమ్-జన్నాతున్-నఈమ్. 9. ఖాలి-
దీన-ఫీహా-వత్-దల్లాహి-హఖ్‌ఖన్-వహువల్-అజీజుల్-
హకీమ్. 10. ఖల-ఖస్-సమావాతి-బిగైరి-అమదిన్-
తరౌనహా-వ-అల్‌ఖా-ఫిల్-అర్‌జి రవాసియ-అన్‌తమీద-
బికుమ్-వబస్స ఫీహా-మిన్-కుల్లిదాబ్బతిన్-వఅన్-జల్‌నా-
మినస్సమాఇ-మాఅన్-ప అమ్-బత్‌నా-ఫీహా-మిన్-కుల్లి-
జౌజిన్-కరీమ్.



كَذٰلِكَ يَطْبَعُ اللّٰهُ عَلٰى قُلُوْبِ الَّذِيْنَ لَا يَعْلَمُوْنَ (٥٩) فَاصْبِرْ
اِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ وَّلَا يَسْتَخِفَّنَّكَ الَّذِيْنَ لَا يُوْقِنُوْنَ (٦٠)

سُوْرَةُ لُقْمٰنَ مَكِّيَّةٌ وَّهِيَ اَرْبَعٌ وَّثَلٰثُوْنَ اٰيَةً وَّاَرْبَعُ رُكُوْعَاتٍ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

الٓمّٓ (١) تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْحَكِيْمِ (٢) هُدًى وَّرَحْمَةً لِّلْمُحْسِنِيْنَ (٣)
الَّذِيْنَ يُقِيْمُوْنَ الصَّلٰوةَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَهُمْ بِالْاٰخِرَةِ هُمْ
يُوْقِنُوْنَ (٤) اُولٰٓئِكَ عَلٰى هُدًى مِّنْ رَّبِّهِمْ وَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ (٥)
وَمِنَ النَّاسِ مَنْ يَّشْتَرِيْ لَهْوَ الْحَدِيْثِ لِيُضِلَّ عَنْ سَبِيْلِ
اللّٰهِ بِغَيْرِ عِلْمٍ وَّيَتَّخِذَهَا هُزُوًا اُولٰٓئِكَ لَهُمْ عَذَابٌ مُّهِيْنٌ (٦)
وَاِذَا تُتْلٰى عَلَيْهِ اٰيٰتُنَا وَلّٰى مُسْتَكْبِرًا كَاَنْ لَّمْ يَسْمَعْهَا كَاَنَّ
فِيْٓ اُذُنَيْهِ وَقْرًا فَبَشِّرْهُ بِعَذَابٍ اَلِيْمٍ (٧) اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ لَهُمْ جَنّٰتُ النَّعِيْمِ (٨) خٰلِدِيْنَ فِيْهَا وَعْدَ اللّٰهِ حَقًّا
وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ (٩) خَلَقَ السَّمٰوٰتِ بِغَيْرِ عَمَدٍ تَرَوْنَهَا وَاَلْقٰى
فِي الْاَرْضِ رَوَاسِيَ اَنْ تَمِيْدَ بِكُمْ وَبَثَّ فِيْهَا مِنْ كُلِّ دَآبَّةٍ
وَاَنْزَلْنَا مِنَ السَّمَآءِ مَآءً فَاَنْۢبَتْنَا فِيْهَا مِنْ كُلِّ زَوْجٍ كَرِيْمٍ (١٠)



59. ఇట్లు తెలివిలేని వారి హృదయములపై దేవుఁడు ముద్రవేయును. 60. కావున నీవు ఓర్పువహించియుండుము. నిశ్చయముగా దేవుని వాగ్దానము సత్యమైనది. మఱి విశ్వాసహీనులు నిన్ను చలింపఁజేయకుందురు గాక!

సూరయె లుఖ్మాన్ 31, మక్కీయ: 34 వాక్యములు.

అమిత దయగల వాడును ప్రేమించువాడునగుఅల్లా:పేర

1. అలిఫ్-లామ్-మీమ్. 2. ఇవి వివేకముతోనిండియుండు గ్రంథముయొక్క వాక్యములున్నవి. 3. సత్కార్యములు చేయువారికి సన్మార్గమునుదయయును చూపునది. 4. వారు నమాజునుస్థిరముగా సలుపువారును. మఱిజకాతు చెల్లించువారును. మఱియు వారు పరలోకమునందు విశ్వాసముగలవారును. 5. వారు తమ ప్రభువు నుండి సన్మార్గమందున్నవారలు. మఱి వారలే జయముపొందువారలు. 6. మఱియు జనులలో నొకడు తెలివిలేక ప్రజలను దేవుని మార్గమునుండి తప్పించుటకుఁగాను దానితో పరిహాసములాడుటకుఁగాను వినోదపు మాటలను కొనువాఁడు గలఁడు. ఇట్టి వారలకు అవమానపఱచునట్టి శిక్షగలదు. 7. మఱియు మా వాక్యములు చదివి వానికి వినిపించునపుడు వాని రెండు చెవులలో చెవుడు ఉన్నట్లు వాఁడు వానిని వినక గర్వముతో మరలిపోవును. కావున వానికి దుఃఖకరమైన శిక్షయున్నది అనువార్త వానికి వినిపింపుము. 8. నిశ్చయముగా నెవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో వారికి సౌఖ్యములు గల స్వర్గ వనములు గలవు. 9. అందువారు శాశ్వతముగా నుందురు. ఇది దేవుఁడు చేసిన సత్యమైన వాగ్దానము. మఱియు ఆతఁడు సర్వశక్తుఁడును వివేచనాపరుఁడును. 10. దేవుఁడు స్తంభములు లేని ఆకాశమును పుట్టించెను. దానిని మీరు చూచుచున్నారు. మఱియు భూమి మిమ్ము తీసికొని వ్రాలకుండ యుండుటకుఁగాను అందుపర్వతములనుంచెను. మఱియు అందు అన్ని విధముల జంతువులను వ్యాపింపఁజేసెను. మఱియు మేము ఆకాశమునుండి నీళ్లను కుర్పించితిమి. ఆ పిదప భూమినుండి అన్ని విధముల మంచి మొలకలనుత్పత్తించితిమి.

11. హాజా-ఖల్-ఖుల్లాహి-ఫ-అరూనీ-మాజా-ఖల-ఖల్-లజీన-మిన్-దూనిహీ-బలిజ్-జాలిమూన-ఫీ-జలాలిమ్-ముబీన్. 12. వల-ఖద్-ఆతైనా-లుఖ్-మానల్-హిక్మత-అనిష్-కుర్-లిల్లాహి-వమన్-యష్కుర్-ఫ ఇన్నమా-యష్-కురు-లి-నఫ్సిహీ-వమన్-కఫర-ఫఇన్నల్లాహ-గని-య్యున్-హమీద్. 13. వఇజ్‌ఖాల-లుఖ్మాను-లిబ్‌నిహీ-వహువ-యఇ-జుహూ-యా-బునయ్యా-లాతుష్-రిక్-బిల్లాహి-ఇన్నష్-షిర్క-లజుల్-ముల్-తజీమ్. 14. వ-వస్సైనల్-ఇన్‌సాన-బి-వాలి-దైహి-హమలత్‌హు-ఉమ్ముహు-వహ్-నన్-తలా-వహ్‌నిన్-వ-ఫిసాలుహూ-ఫీతామైని-అనిష్-కుర్-లీ-వలి-వాలిదైక-ఇలయ్యల్-మసీర్. 15. వఇన్-జాహదాక-తలా-అన్-తుష్‌రిక-బీ-మాలైస-లక-బిహీ-ఇల్-మున్-ఫలా-తు-తిత్-హుమా-వ-సాహిబ్-హుమా-ఫిద్-దున్యా-మత్-రూఫన్-వత్-తబిత్-సబీల-మన్-అనాబ-ఇలయ్యా-సుమ్మ-ఇలయ్యా-మర్-జిఉకుమ్-ఫ-ఉనబ్బి-ఉకుమ్-బిమా-కున్-తుమ్-తత్-మలూన్. 16. యాబునయ్యా-ఇన్నహా-ఇన్-తకు-మిస్ఖాల-హబ్బ-తిమ్-మిన్-ఖర్-దలిన్-ఫతకున్-ఫీ-సఖ్-రతిన్-ఔ-ఫిస్-సమా-వాతి-ఔ-ఫిల్-అర్జి-యాతి-బి-హల్లాహు-ఇన్నల్లాహ-లతీ-ఫున్-ఖబీర్. 17. యా-బునయ్యా-అఖిమిస్-సలాత-వా-ముర్-బిల్-మత్-రూఫి-వన్హ-తనిల్-మున్‌కరి-వస్బిర్-తలా-మాఅసాబక-ఇన్నజాలిక-మిన్-తజ్‌మిల్-ఉమూర్. 18. వలా-తుసత్-ఇర్-ఖద్దక-లిన్నాసి-వలా-తమ్‌షి-ఫిల్-అర్జి-మరహన్-ఇన్నల్లాహ-లా-యుహిబ్బు-కుల్ల-ముఖ్‌తాలిన్-ఫఖూర్.

اتل ما اوحي ۲۱ — ۴۱۳ — لقمٰن ۳۱

هٰذَا خَلْقُ اللّٰهِ فَاَرُوْنِيْ مَاذَا خَلَقَ الَّذِيْنَ مِنْ دُوْنِهٖ ؕ بَلِ
الظّٰلِمُوْنَ فِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ﴿۱۱﴾ وَلَقَدْ اٰتَيْنَا لُقْمٰنَ الْحِكْمَةَ اَنِ اشْكُرْ
لِلّٰهِ ؕ وَمَنْ يَّشْكُرْ فَاِنَّمَا يَشْكُرُ لِنَفْسِهٖ ۚ وَمَنْ كَفَرَ فَاِنَّ اللّٰهَ غَنِيٌّ
حَمِيْدٌ ﴿۱۲﴾ وَاِذْ قَالَ لُقْمٰنُ لِابْنِهٖ وَهُوَ يَعِظُهٗ يٰبُنَيَّ لَا تُشْرِكْ بِاللّٰهِ ؕ
اِنَّ الشِّرْكَ لَظُلْمٌ عَظِيْمٌ ﴿۱۳﴾ وَوَصَّيْنَا الْاِنْسَانَ بِوَالِدَيْهِ ۚ حَمَلَتْهُ
اُمُّهٗ وَهْنًا عَلٰى وَهْنٍ وَّفِصٰلُهٗ فِيْ عَامَيْنِ اَنِ اشْكُرْ لِيْ وَلِوَالِدَيْكَ ؕ
اِلَيَّ الْمَصِيْرُ ﴿۱۴﴾ وَاِنْ جَاهَدٰكَ عَلٰۤى اَنْ تُشْرِكَ بِيْ مَا لَيْسَ لَكَ
بِهٖ عِلْمٌ فَلَا تُطِعْهُمَا وَصَاحِبْهُمَا فِي الدُّنْيَا مَعْرُوْفًا ۫ وَّاتَّبِعْ
سَبِيْلَ مَنْ اَنَابَ اِلَيَّ ۚ ثُمَّ اِلَيَّ مَرْجِعُكُمْ فَاُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ
تَعْمَلُوْنَ ﴿۱۵﴾ يٰبُنَيَّ اِنَّهَاۤ اِنْ تَكُ مِثْقَالَ حَبَّةٍ مِّنْ خَرْدَلٍ
فَتَكُنْ فِيْ صَخْرَةٍ اَوْ فِي السَّمٰوٰتِ اَوْ فِي الْاَرْضِ يَاْتِ بِهَا
اللّٰهُ ؕ اِنَّ اللّٰهَ لَطِيْفٌ خَبِيْرٌ ﴿۱۶﴾ يٰبُنَيَّ اَقِمِ الصَّلٰوةَ وَاْمُرْ
بِالْمَعْرُوْفِ وَانْهَ عَنِ الْمُنْكَرِ وَاصْبِرْ عَلٰى مَاۤ اَصَابَكَ ؕ
اِنَّ ذٰلِكَ مِنْ عَزْمِ الْاُمُوْرِ ﴿۱۷﴾ ۚ وَلَا تُصَعِّرْ خَدَّكَ لِلنَّاسِ وَلَا
تَمْشِ فِي الْاَرْضِ مَرَحًا ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُوْرٍ ﴿۱۸﴾ ۚ

منزل ۵

11. ఇదంతయు దేవుఁడు సృష్టించినది. ఇఁక దేవుని తప్ప నితరులు ఏమి పుట్టించిరో నాకు చూపింపుఁడు. అట్లు కాదు! కాని ఈ దుర్మార్గులు స్పష్టమైన దుర్మార్గములోఁబడి యున్నారు. 12. మఱియు మేము లుఖ్మానునకు వివేకము నొసంగి దేవునికి కృతజ్ఞత సలుపుచుండుము అని ఆజ్ఞాపించితిమి. మఱెవఁడు కృతజ్ఞత సలుపునో వాఁడు తన మేలు కొఱకే కృతజ్ఞత సలుపుచున్నాఁడు. మఱెవఁడు కృతఘ్నత చేయునో వాఁడు తన నష్టమే చేసికొనును. మఱి దేవుఁడు లక్ష్యము చేయనివాఁడును స్తోత్రనీయుఁడును. 13. మఱియు లుఖ్మాను తన పుత్రునికి బోధ చేయుచు ఓ కుమారా! దేవునికి సాటి కల్పింపకుము. దేవునికి సాటి కల్పించుట చాల అన్యాయము అని పలికెను. 14. మఱియు మేము మానవునకు అతని తల్లిదండ్రుల విషయమిట్లు తాకీదు చేసితిమి. అతని తల్లి అతనిని గర్భములో బలహీనతపై బలహీనత వహించుచు మోసియుండెను. మరలవాఁడు పాలు రెండు సంవత్సరములలో విడిచిపెట్టును. నాకును నీ తల్లిదండ్రులకును కృతజ్ఞత సలుపుము. నా యొద్దకే తిరిగి రావలసియున్నది. 15. మఱి నీకుఁదెలియని దానిని నాకు సాటిగా కల్పింపుము అని వారిద్దఱు నిన్ను బలవంత పెట్టినచో నీవు వారి మాట వినకుము. మఱి ఇహలోక విషయములో ధర్మప్రకారముగా వారికి తోడుగానుండుము. మఱి నా వైపునకు మరలియున్న వాని మార్గమును మాత్రమే అనుసరింపుము. మరల మీరందఱు తిరిగి నా యొద్దకు రావలసియున్నది. అపుడు మీరు చేయుచున్న కర్మలన్నియు మీకుఁ దెలుపుదును. 16. "ఓ కుమారా! ఆవగింజంత కర్మ ఏదైన యొక రాతిబండలోఁగాని లేదా ఆకాశములలోఁగాని లేదా భూమిలోపల గాని యుండినచో దేవుఁడు దానిని తీసికొని వచ్చును. నిశ్చయముగా దేవుఁడు అతి సూక్ష్మముల నెఱుఁగువాఁడును సర్వజ్ఞుఁడును. 17. ఓ కుమారా! నమాజును స్థిరముగా సలుపుము. మఱి సత్కార్యములను గూర్చి బోధింపుము. మఱి పాప కార్యములను గూర్చి నిషేధింపుము. మఱి నీకు వచ్చు కష్టములను సహింపుము. నిశ్చయముగా నిది చాలా ధైర్యముగల పనులలోఁజేరినది. 18. మఱి ప్రజల యెదుట ముఖము చిట్లించుకొనకుము. మఱి భూమిపై నిక్కుచు నడవకుము. నిశ్చయముగా దేవుఁడు గర్వము వహించిన వానిని డంబాలు కొట్టుకొను వానిని ప్రేమింపఁడు.

19. వఖ్‌సిద్-ఫీ-మష్‌యిక-వగ్-జుజ్-మిన్-సౌతిన్-ఇన్న-అన్-కరల్-అస్‌వాతి-లసౌతుల్-హమీర్. 20. అలమ్-తరౌ-అన్నల్లాహ-సఖ్ ఖర-లకుమ్-మా-ఫిస్-సమా-వాతి-వమా-ఫిల్-అర్‌జి-వ-అస్-బగ-తలైకుమ్-నిత్‌మహూ-జాహిరతన్-వ-బాతి-నతన్. వ-మినన్నాని-మన్-యుజాదిలు-ఫిల్లాహి-బిగైరి-ఇల్-మిన్-వలా-హుదన్-వలా-కితాబిమ్-మునీర్. 21. వఇజా-ఖీల-లహు-ముత్-తబిఉ-మా-అన్-జెలల్లాహు-ఖాలూ-బల్-నత్-తబిఉ మా-వజద్నా-తలైహి-ఆబాఅనా-అవ-లౌ-కానష్-షైతాను-యద్-ఉహుమ్-ఇలా-తజాబిస్-సఈర్.22. వమన్-యుస్-లిమ్-వజ్-హూ ఇలల్లాహి-వహువ-ముహ్‌సినున్-ఫఖదిస్-తమ్‌సక-బిల్-ఉర్‌వతిల్-ఉస్‌ఖా-వ-ఇలల్లాహి-తఖిబతుల్-ఉమూర్. 23. వ-మన్-కఫర-ఫలా-యహ్-జున్‌క-కుఫ్‌రుహ్-ఇలైనా-మర్-జి-ఉ-హుమ్-ఫ-నునబ్-బిఉ-హుమ్-బిమా-తమిలూ-ఇన్నల్లాహ-తలీముమ్-బి-జాతిస్-సుదూర్. 24. ను-మత్తిఉ-హుమ్-ఖలీ-లన్-సుమ్మ-నజ్-తర్రుహుమ్-ఇలా-అజాబిన్-గలీజ్, 25. వల-ఇన్-సఅల్-తహుమ్-మన్-ఖల-ఖస్-సమా-వాతి-వల్-అర్‌జ-ల-యఖూ-లున్నల్లాహు-ఖులిల్-హమ్‌దు-లిల్లాహి-బల్-అక్-సరుహుమ్-లా-యత్-లమూన్. 26. లిల్లాహి-మా-ఫిస్-సమా-వాతి-వల్-అర్‌జి-ఇన్నల్లాహ-హువల్-గనియ్యుల్-హమీద్. 27. వలౌ-అన్న-మాఫిల్-అర్‌జి-మిన్-షజరతిన్-అఖ్-లామున్-వల్-బహ్‌రుం-యముద్దుహూ-మింబత్-దిహీ-సబ్-అతు-అబ్-హురిమ్-మా-నఫి-దత్-కలి-మాతుల్లాహి-ఇన్నల్లాహ-అజీజున్-హకీమ్.

اتل ما اوحي ٢١ ٤١٤ لقمٰن ٣١

وَاقْصِدْ فِيْ مَشْيِكَ وَاغْضُضْ مِنْ صَوْتِكَ ۭ اِنَّ اَنْكَرَ الْاَصْوَاتِ
لَصَوْتُ الْحَمِيْرِ ﴿١٩﴾ اَلَمْ تَرَوْا اَنَّ اللّٰهَ سَخَّرَ لَكُمْ مَّا فِي السَّمٰوٰتِ وَمَا
فِي الْاَرْضِ وَاَسْبَغَ عَلَيْكُمْ نِعَمَهٗ ظَاهِرَةً وَّبَاطِنَةً ۭ وَمِنَ النَّاسِ
مَنْ يُّجَادِلُ فِي اللّٰهِ بِغَيْرِ عِلْمٍ وَّلَا هُدًى وَّلَا كِتٰبٍ مُّنِيْرٍ ﴿٢٠﴾ وَ
اِذَا قِيْلَ لَهُمُ اتَّبِعُوْا مَآ اَنْزَلَ اللّٰهُ قَالُوْا بَلْ نَتَّبِعُ مَا وَجَدْنَا
عَلَيْهِ اٰبَاۗءَنَا ۭ اَوَلَوْ كَانَ الشَّيْطٰنُ يَدْعُوْهُمْ اِلٰى عَذَابِ السَّعِيْرِ ﴿٢١﴾
وَمَنْ يُّسْلِمْ وَجْهَهٗٓ اِلَى اللّٰهِ وَهُوَ مُحْسِنٌ فَقَدِ اسْتَمْسَكَ
بِالْعُرْوَةِ الْوُثْقٰى ۭ وَاِلَى اللّٰهِ عَاقِبَةُ الْاُمُوْرِ ﴿٢٢﴾ وَمَنْ كَفَرَ فَلَا
يَحْزُنْكَ كُفْرُهٗ ۭ اِلَيْنَا مَرْجِعُهُمْ فَنُنَبِّئُهُمْ بِمَا عَمِلُوْا ۭ اِنَّ اللّٰهَ
عَلِيْمٌۢ بِذَاتِ الصُّدُوْرِ ﴿٢٣﴾ نُمَتِّعُهُمْ قَلِيْلًا ثُمَّ نَضْطَرُّهُمْ اِلٰى
عَذَابٍ غَلِيْظٍ ﴿٢٤﴾ وَلَىِٕنْ سَاَلْتَهُمْ مَّنْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ
لَيَقُوْلُنَّ اللّٰهُ ۭ قُلِ الْحَمْدُ لِلّٰهِ ۭ بَلْ اَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ﴿٢٥﴾ لِلّٰهِ مَا
فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ اِنَّ اللّٰهَ هُوَ الْغَنِيُّ الْحَمِيْدُ ﴿٢٦﴾ وَلَوْ اَنَّمَا
فِي الْاَرْضِ مِنْ شَجَرَةٍ اَقْلَامٌ وَّالْبَحْرُ يَمُدُّهٗ مِنْۢ بَعْدِهٖ
سَبْعَةُ اَبْحُرٍ مَّا نَفِدَتْ كَلِمٰتُ اللّٰهِ ۭ اِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ﴿٢٧﴾

منزل ٥

19. మఱి నీవు నడుచునపుడు మితముగా నడువుము. మఱి నీ శబ్దమును తగ్గింపుము నిశ్చయముగా అన్ని శబ్దములలో చాల అసహ్యమైనది గాడిద శబ్దము. (అని లుఖ్మాను పలికెను). 20. దేవుఁడు ఆకాశములోను భూమిలోను ఉన్న సమస్తమును మీ పనిలో తగిలించి అతఁడు బహిరంగముగాను మఱుఁగుగా ఉన్న తన మేళ్ళను మీకు సంపూర్ణముగాఁ జేసియున్నది మీకు తెలియదా! మఱి ప్రజలలో కొందఱు జ్ఞానమును ప్రమాణమును ప్రకాశమానమైన గ్రంథమును లేకయే దేవుని విషయము వాదించువారలును గలరు. 21. మఱి మీరు దేవుఁడు పంపినదాని ననుసరింపుఁడు అని వారితో చెప్పఁబడినపుడు అట్లు కాదు. మా తాతముత్తాతలు చేయుచు వచ్చిన దానినే మేము అనుసరింతుము అని వారు పలుకుదురు. ఏమి వారి పెద్దలను సైతాను నరకబాధ వైపునకు పిలుచుచున్నను వారట్లు చేయుదురా! 22. మఱెవఁడు తన ముఖమును దేవుని వైపున వంచి సత్కార్యములు చేయునో వాఁడు గట్టి కడియమును పట్టుకొనెను. మఱి తుదకు అన్ని కార్యములు దేవుని యొద్దకే చేరవలసియున్నది. 23. మఱెవఁడు తిరస్కరించునో వాని తిరస్కారము వలన నీవు దుఃఖపడకుము. వారందఱు తుదకు మా యొద్దకే తిరిగి రావలసియున్నది. కావున వారు చేయుచున్న కర్మలను గూర్చి మేము వారికి దెలుపుదుము. హృదయములలోనున్న విషయము దేవునికి బాగుగా దెలియును. 24. మేము వారికి కొన్నాళ్ళ సౌఖ్యము నొసంగియున్నారము. పిదప కఠిన బాధ వైపునకు వారిని లాగితెత్తుము. 25. మఱెవఁడు ఆకాశములను భూమిని పుట్టించెను? అని నీవు వారిని ప్రశ్నించినచో దేవుఁడు అని వారు తప్పక పలుకుదురు. సర్వస్తోత్రములు దేవునికే యున్నవి అని నీవు పలుకుము. కాని వారిలో పెక్కుమందికి తెలియదు. 26. ఆకాశములలోను భూమిలోను ఉన్న సమస్తము దేవునిదే నిశ్చయముగా దేవుఁడు లక్ష్యము చేయనివాఁడును స్తోత్రనీయుఁడును. 27. మఱియు భూమిలోనున్న వృక్షములన్నియు కలములుగాను, ఈ సముద్రమే గాక మఱియేడు సముద్రములును చేరి సిరాగానైనను దేవుని (మహిమ సూచించు) వాక్యములు తఱిగిపోవు. నిశ్చయముగా దేవుఁడు సర్వశక్తుఁడును, వివేచనాపరుఁడును.

28. మా-ఖల్-ఖుకుమ్-వలా-బత్-సుకుమ్-ఇల్లా-కనఫ్-
సిన్-వాహి-దతిన్-ఇన్నల్లాహ-సమీఉమ్-బసీర్. 29.
అలమ్-తర-అన్నల్లాహ-యూలి-జుల్-లైల ఫిన్నహారి-
వయూలి-జున్నహార-ఫిల్లైలి-వసఖ్-ఖరషమ్‌స-వల్-
ఖమర-కుల్లున్-యజ్‌రీ. ఇలా అజలిమ్-ముసమ్మన్-వ
అన్న-ల్లాహ-బిమాతత్- మలూన-ఖబీర్-జాలిక-
బిఅన్నల్లాహ-హువల్‌హఖ్-ఖు-వ అన్నమా యద్‌వూన-
మిన్ దూనిహిల్-బాతేలు-వ-అన్నల్లాహ-హువల్-
అలియ్యుల్-కబీర్. 31. అలమ్-తర-అన్నల్-ఫుల్‌క-
తజ్‌రీ-ఫిల్-బహ్‌రి-బి-నిత్-మతిల్లాహి-లి-యురి-
యకుమ్-మిన్-ఆయాతిహీ-ఇన్న-ఫీ-జాలిక-ల-
ఆయాతిల్-లి-కుల్లి-సబ్బారిన్-షకూర్. 32. వ-ఇజా-గషి-
యహుమ్-మౌజున్-కజ్-జుల-లి-దఅ-వుల్లాహ-ముఖ్-
లిసీన-లహుద్-దీన్-ఫలమ్మా-నజ్‌జా-హుమ్-ఇలల్-బర్రి-
ఫ-మిన్-హుమ్-ముఖ్-తసీ-దున్-వమా-యజ్-హదు-బి-
ఆయాతినా-ఇల్లా-కుల్లు-ఖత్తారిన్-కఫూర్. 33.
యాఅయ్యు-హన్నాసుత్తఖూ-రబ్బకుమ్-వఖ్‌షౌ-యౌమల్-
లా-యజ్‌జీ-వాలిదున్-అన్-వల-దిహీ-వలా-మౌలూ-
దున్-హువ-జాజిన్-అన్‌వాలి-దిహీ-షై-అన్-ఇన్న-వఅ-
దల్లాహి-హఖ్‌ఖున్-ఫలా-తగుర్-రన్నకుముల్-హయాతుద్-
దున్యా-వలా-యగుర్-రన్న-కుమ్-బిల్లాహిల్-గరూర్. 34.
ఇన్నల్లాహ-ఇన్‌దహూ-ఇల్-ముస్-సాఅతి-వ-యునజ్-
జిలుల్-గైస వ-యఅ్-లము-మాఫిల్-అర్-హామి-వమా-
తద్‌రీ-నఫ్‌సుమ్-మాజా-తక్-సిబు-గదన్-వమా-తద్రీ-నఫ్-
సుమ్-బి-అయ్యి-అర్‌జిన్-తమూతు-ఇన్నల్లాహ-
అలీమున్-ఖబీర్.

اتل ما اوحي ٢١ ٤١٥ لقمٰن ٣١

مَاخَلْقُكُمْ وَلَابَعْثُكُمْ اِلَّاكَنَفْسٍ وَّاحِدَةٍ ۭ اِنَّ اللّٰهَ سَمِيْعٌۢ بَصِيْرٌ ﴿٢٨﴾
اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ يُوْلِجُ الَّيْلَ فِى النَّهَارِ وَيُوْلِجُ النَّهَارَ فِى الَّيْلِ
وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ ۡ كُلٌّ يَّجْرِىْٓ اِلٰٓى اَجَلٍ مُّسَمًّى وَّاَنَّ اللّٰهَ
بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ﴿٢٩﴾ ذٰلِكَ بِاَنَّ اللّٰهَ هُوَ الْحَقُّ وَاَنَّ مَا يَدْعُوْنَ
مِنْ دُوْنِهِ الْبَاطِلُ ۙ وَاَنَّ اللّٰهَ هُوَ الْعَلِىُّ الْكَبِيْرُ ﴿٣٠﴾ اَلَمْ تَرَ اَنَّ
الْفُلْكَ تَجْرِىْ فِى الْبَحْرِ بِنِعْمَتِ اللّٰهِ لِيُرِيَكُمْ مِّنْ اٰيٰتِهٖ ۭ اِنَّ فِىْ
ذٰلِكَ لَاٰيٰتٍ لِّكُلِّ صَبَّارٍ شَكُوْرٍ ﴿٣١﴾ وَاِذَا غَشِيَهُمْ مَّوْجٌ كَالظُّلَلِ
دَعَوُا اللّٰهَ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ڬ فَلَمَّا نَجّٰىهُمْ اِلَى الْبَرِّ
فَمِنْهُمْ مُّقْتَصِدٌ ۭ وَمَا يَجْحَدُ بِاٰيٰتِنَآ اِلَّا كُلُّ خَتَّارٍ كَفُوْرٍ ﴿٣٢﴾
يٰٓاَيُّهَا النَّاسُ اتَّقُوْا رَبَّكُمْ وَاخْشَوْا يَوْمًا لَّا يَجْزِىْ وَالِدٌ
عَنْ وَّلَدِهٖ ۡ وَلَا مَوْلُوْدٌ هُوَ جَازٍ عَنْ وَّالِدِهٖ شَيْــــًٔا ۭ اِنَّ وَعْدَ
اللّٰهِ حَقٌّ فَلَا تَغُرَّنَّكُمُ الْحَيٰوةُ الدُّنْيَا ۪ وَلَا يَغُرَّنَّكُمْ بِاللّٰهِ
الْغَرُوْرُ ﴿٣٣﴾ اِنَّ اللّٰهَ عِنْدَهٗ عِلْمُ السَّاعَةِ ۚ وَيُنَزِّلُ الْغَيْثَ ۚ وَ
يَعْلَمُ مَا فِى الْاَرْحَامِ ۭ وَمَا تَدْرِىْ نَفْسٌ مَّاذَا تَكْسِبُ غَدًا ۭ
وَمَا تَدْرِىْ نَفْسٌۢ بِاَىِّ اَرْضٍ تَمُوْتُ ۭ اِنَّ اللّٰهَ عَلِيْمٌ خَبِيْرٌ ﴿٣٤﴾

منزل ٥

28. మిమ్ములందఱిని పుట్టించుట, (చచ్చిన పిదప) మిమ్ములందఱిని తిరిగి సజీవులుగఁజేయుట ఒక
మనుష్యునిఁ జేసినట్లున్నది. నిశ్చయముగా దేవుఁడు సర్వము వినువాఁడును చూచువాఁడును. 29. దేవుఁడు రాత్రిని
పగటిలోను పగటిని రాత్రిలోను ప్రవేశింపఁ జేయుచున్నాఁడు అనియు అతఁడు సూర్యుని చంద్రుని పనిలో
నియమించియున్నాఁడు అనియు ప్రతి యొక్కటియు నియమిత కాలము వఱకు నడచును అనియు మీరు
చేయునదంతయు దేవునికిఁ దెలియును అనియు నీకుఁదెలియదా! 30. దేవుఁడే సత్యమైన వాఁడును, వారు అతని
వదలి ఎద్దానిని ప్రార్థించుచున్నారో అది అసత్యమైనదియును దేవుఁడే అందఱికంటె గొప్పవాఁడును సర్వాధికుఁడును
కాఁబట్టి యిట్లు చెప్పఁబడెను. 31. దేవుఁడు తన శక్తి సూచనలు మీకుఁ చూపుటకుఁగాను అతని అనుగ్రహముచే
సముద్రములో నావ నడుచుచున్నది అను విషయము నీకుఁ దెలియదా! నిశ్చయముగా నిందు సహనమును
కృతజ్ఞతయును గల ప్రతి వానికి సూచనలు గలవు. 32. మఱి మేఘముల వలె అలలు తమ్ము క్రమ్ముకొన్నపుడు
వారు భయభక్తులతో దేవునినే వేఁడుకొందురు. ఆ పిదప దేవుఁడు వారిని రక్షించి నేలపై దింపినపుడు వారిలో
కొందఱు మధ్యమార్గమందుందురు. మఱి మా వాక్యములను ప్రతి ద్రోహియును కృతఘ్నుఁడును మాత్రము
తిరస్కరించును. 33. "ఓ జనులారా! మీరు మీ ప్రభువునకు భయపడుఁడు. మఱి ఏ తండ్రియు తన కుమారునకు
పరిహారము (బదులు) నొసంగఁజాలనట్టియు ఏ కుమారుఁడును తన తండ్రికి పరిహారము (బదులు) నొసంగఁజాలనట్టి
దినమునకు భయపడుఁ(డు. నిశ్చయముగా దేవుని వాగ్దానము సత్యమైనది. కావున ఇహ లోక జీవితము మిమ్ము
మోసగింపఁగూడదు. మఱి దేవుని పేరుతో మోసగాఁడుమిమ్ము మోసగింపఁగూడదు. 34. నిశ్చయముగా
ప్రళయమువచ్చు కాలము దేవునికే తెలియును. మరి అతఁడే వర్షము కురిపించుచున్నాడు. మఱి అతఁడే గర్భములలో
నున్న దాని నెఱుంగును. మఱి ఏ మానవుఁడును తాను రేపు ఏమి సంపాదించునో యెరుంగడు. మరి ఏ మానవుడును
తాను ఏ భూమిలో మరణించునో యెఱుంగఁడు. నిశ్చయముగా దేవుడు సర్వము తెలిసినవాఁడును, జాగ్రత్తపరుఁడును.

## సూరయె సజ్‌దహ్ మక్కీ, రుకూ-3, ఆయతెఁ-30

బిస్మిల్లా-హి౹ర్రహ్మా నిౖర్రహీమ్

1. అలిఫ్-లామ్-మీమ్. 2. తన్‌జీలుల్-కితాబి-లారై బ-ఫీహి-మిర్-రబ్బిల్-తలమీన్. 3. అమ్-యఖూలూ-నఫ్-తరాహు-బల్-హువల్-హఖ్ఖు-మిర్-రబ్బిక-లి-తున్‌జీర-ఖౌమమ్-మా-అతాహుమ్-మిన్-నజీరిమ్-మిన్-ఖబ్-లిక-ల-తల్ల-హుమ్-యహ్-తదూన్. 4. అల్లా-హుల్లజీ-ఖలఖస్-సమావాతి-వల్-అర్‌జ-వమా-బైన-హుమా-ఫీ-సిత్తతి-అయ్యా-మిన్-సుమ్మస్-తవా-తలల్-తర్‌షి-మా-లకుమ్-మిన్-దూనిహీ-మిన్-వలియ్యిన్-వలా-షఫీ-ఇన్-అఫలా-తత-జక్కరూన్. 5. యుదబ్బి-రుల్-అమ్‌ర మినస్-సమాఇ-ఇలల్-అర్‌జి-సుమ్మ-యత్-రుజు-ఇలైహి-ఫీ-యౌమిన్-కానమిఖ్-దారుహూ-అల్-ఫ-సనతిమ్-మిమ్మా-తఉద్దూన్. 6. జాలిక-తలిముల్-గైబి-వష్-షహాద-తిల్ అజీజుర్-రహీమ్. 7. అల్లజీ-అహ్‌సన-కుల్ల-షై-ఇన్-ఖలఖహూ-వ-బదఅ-ఖల్-ఖల్-ఇన్‌సాని-మిన్-తీన్. 8. సుమ్మ-జతల-నస్-లహూ-మిన్-సులా-లతిమ్-మిమ్-మాఇమ్-మహీన్. 9. సుమ్మ-సవ్వాహు-వనఫఖ-ఫీహి-మిర్-రూహిహీ-వ-జతల-లకుముస్-సమ్-త-వల్-అబ్-సార-వల్-అఫ్-ఇదత-ఖలీలమ్-మాతష్-కురూన్. 10. వఖాలూ-అఇజా-జలల్నా-ఫిల్-అర్‌జి-అ-ఇన్నా-లఫీ-ఖల్-ఖిన్-జ-దీదిన్-బల్-హుమ్-బి-లిఖాఇ-రబ్బిహిమ్-కాఫిరూన్.



سورة السجدة مكية

بسم الله الرحمن الرحيم ○
الم ① تنزيل الكتب لا ريب فيه من رب العلمين ② ام
يقولون افترىه بل هو الحق من ربك لتنذر قوما ما
اتىهم من نذير من قبلك لعلهم يهتدون ③ الله
الذي خلق السموت والارض وما بينهما في ستة ايام
ثم استوى على العرش ما لكم من دونه من ولي ولا شفيع
افلا تتذكرون ④ يدبر الامر من السماء الى الارض ثم
يعرج اليه في يوم كان مقداره الف سنة مما تعدون ⑤
ذلك علم الغيب والشهادة العزيز الرحيم ⑥ الذي احسن
كل شيء خلقه وبدا خلق الانسان من طين ⑦ ثم جعل
نسله من سللة من ماء مهين ⑧ ثم سوىه ونفخ فيه من
روحه وجعل لكم السمع والابصار والافدة قليلا ما
تشكرون ⑨ وقالوا ءاذا ضللنا في الارض ءانا لفي
خلق جديد بل هم بلقاء ربهم كفرون ⑩

منزل ٥

సూరయె సజ్‌దహ్ 32, మక్కీ 30 వాక్యములు

అమిత దయగల వాడును ప్రేమించువాడునగు అల్లాః పేర

1. అలిఫ్ లామ్-మీమ్. (దీని వాస్తవమైన అర్థము దేవునికే యెఱుక. సూరాయే బఖరా చూడుడు.) 2. ఇది సర్వలోకముల ప్రభువు పంపిన గ్రంథమున్నది. ఇందు ఎలాంటి సందేహము లేదు. 3 ఇది ప్రవక్త స్వయముగా కల్పించుకొన్నది అని వారు పలుకుదురా! అట్లు కాదు. నీకుఁ పూర్వము ఎవరి యొద్దకు ఏ భయపెట్టువాఁడును రాలేదో అట్టివారిని నీవు భయపెట్టుటకును వారు సన్మార్గమునకు వచ్చుటకును ఇది నీ ప్రభువు నుండి వచ్చిన సత్యమైన గ్రంథమున్నది. 4. దేవుఁడేను, ఆకాశమును భూమిని ఆ రెంటి మధ్యనున్న సర్వసృష్టిని ఆఱు దినములలో పుట్టించెను. మరల సింహాసనము (అర్షు)పై స్థిరపడెను. అతఁడు దప్ప మీకు వేఱు సహాయుఁడు గాని సిఫారసు చేయువాఁడు గాని లేఁడు. మఱి మీరేల గమనింపరు? 5. అతఁడే ఆకాశము నుండి భూమి వఱకును ప్రతి కార్యమును నడపుచున్నాడు. మరల అది మీరెంచునట్టి వేయి సంవత్సరములంతటి యొక్క దినమునందు ఆతని యొద్దకు పోయి చేరుచున్నది. 6. అతఁడు మఱుఁగు విషయములను బహిరంగ విషయముల నెఱుంగువాఁడును, సర్వశక్తుఁడును, దయగలవాఁడును. 7. ఆతఁడు ఎద్దానిని పుట్టించెనో అద్దానిని చాల బాగుగా పుట్టించెను. ఆతఁడు మానవుని సృష్టిని మట్టితో ప్రారంభించెను. 8. మరల వాని సంతానమును, సారము నుండి అనఁగా నీచమైన నీళ్ళ నుండి చేసెను. 9. మరల వానిని సవరించెను. మఱియు అందు తన యాత్మను ఊఁదెను. మఱియు మీకు చెవులను కన్నులను హృదయములను నొసంగెను. మీరు చేయు కృతజ్ఞత చాల తక్కువ. 10. మఱియు వారు (అవిశ్వాసులు) ఏమి మేము మట్టిలో కలిసి నశించిపోయిన పిదప తిరిగి మేము క్రొత్తగా సృష్టింపఁబడుదుమా అని పలుకుదురు. మఱి వారు తమ ప్రభువు దర్శనమును (కూడ) తిరస్కరించు వారలు.

11. ఖుల్-యత-వఫ్-ఫాకుమ్-మలకుల్-మౌతిల్-లజీ-
వుక్కిల-బికుమ్-సుమ్మ-ఇలా-రబ్బికుమ్-తుర్-జఊన్. 12.
వ-లౌతరా-ఇజిల్-ముజ్‌రిమూన-నాకిసూ-రుఊసి-హిమ్-
ఇన్‌ద-రబ్బిహిమ్-రబ్బనా-అబ్-సర్నా-వ-సమిత్‌నా-ఫర్-
జిత్‌నా-నత్‌మల్-సాలి-హన్-ఇన్నా-మూఖినూన్. 13.
వలౌ-షినా-ల-ఆతైనా-కుల్ల-నఫ్-సిన్-హుదాహా-వలా-కిన్-
హఖ్‌ఖల్-ఖౌలు-మిన్నీ-ల-అమ్-లఅన్న-జహన్నమ-
మినల్-జిన్నతి-వన్నాసి-అజ్‌మఈన్. 14. ఫ-జూఖూ-
బిమా-నసీతుమ్-లిఖాఅ-యౌమికుమ్-హాజా-ఇన్నా-
నసీనాకుమ్-వజూఖూ-అజాబల్-ఖుల్‌ది-బిమా-
కున్‌తుమ్-తత్‌మలూన్. 15. ఇన్నమా-యూమిను-బి-
ఆయాతి-నల్ల-జీన-ఇజా-జుక్కిరూ-బిహా-ఖర్రూ-సుజ్జదన్-
వ-సబ్బహూ-బి-హమ్‌ది-రబ్బిహుమ్-వహుమ్‌లా-యస్‌తక్-
బిరూన్. 16. తతజాఫా-జునూబు-హుమ్-అనిల్-మజాజిఇ-
యద్‌వూన-రబ్బహుమ్-ఖౌఫన్-వ-తమ-అన్-వ-మిమ్మా-
రజఖ్‌నా-హుమ్-యున్-ఫిఖూన్. 17. ఫలా-తత్‌లము-నఫ్-
సుమ్-మా-ఉఖ్‌ఫియ-లహుమ్-మిన్-ఖుర్రతి-అత్-
యునిన్-జజా-అమ్-బిమా-కానూ-యత్-మలూన్. 18.
అఫ-మన్-కాన-మూమినన్-కమన్-కానఫాసిఖన్-లా-
యస్-తవూన్. 19. అమ్మల్-లజీన-ఆమనూ-వ-
అమిలుస్-సాలిహాతి-ఫలహుమ్-జన్నాతుల్-మావా-
నుజులమ్-బిమా-కానూ-యత్-మలూన్. 20. వ-అమ్మల్-
లజీన-ఫసఖూ-ఫమావా-హుమున్నార్.కుల్లమా-అరాదూ-
అన్-యఖ్‌రుజూ-మిన్‌హా-ఉఈదూ-ఫీహా-వ-ఖీల-
లహుమ్-జూఖూ-అజాబన్నా-రిల్-లజీ-కున్-తుమ్-బిహీ-
తుకజ్-జిబూన్.

اتل مآ اوحي ٢١ — ٤١٧ — السجدة ٣٢

14

قُلْ يَتَوَفّٰىكُمْ مَّلَكُ الْمَوْتِ الَّذِيْ وُكِّلَ بِكُمْ ثُمَّ اِلٰى رَبِّكُمْ
تُرْجَعُوْنَ ﴿١١﴾ وَلَوْ تَرٰٓى اِذِ الْمُجْرِمُوْنَ نَاكِسُوْا رُءُوْسِهِمْ عِنْدَ رَبِّهِمْ
رَبَّنَآ اَبْصَرْنَا وَسَمِعْنَا فَارْجِعْنَا نَعْمَلْ صَالِحًا اِنَّا مُوْقِنُوْنَ ﴿١٢﴾ وَ
لَوْ شِئْنَا لَاٰتَيْنَا كُلَّ نَفْسٍ هُدٰىهَا وَلٰكِنْ حَقَّ الْقَوْلُ مِنِّيْ
لَاَمْلَئَنَّ جَهَنَّمَ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ اَجْمَعِيْنَ ﴿١٣﴾ فَذُوْقُوْا بِمَا
نَسِيْتُمْ لِقَآءَ يَوْمِكُمْ هٰذَا اِنَّا نَسِيْنٰكُمْ وَذُوْقُوْا عَذَابَ الْخُلْدِ بِمَا
كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿١٤﴾ اِنَّمَا يُؤْمِنُ بِاٰيٰتِنَا الَّذِيْنَ اِذَا ذُكِّرُوْا بِهَا خَرُّوْا
سُجَّدًا وَّسَبَّحُوْا بِحَمْدِ رَبِّهِمْ وَهُمْ لَا يَسْتَكْبِرُوْنَ ﴿١٥﴾ تَتَجَافٰى
جُنُوْبُهُمْ عَنِ الْمَضَاجِعِ يَدْعُوْنَ رَبَّهُمْ خَوْفًا وَّطَمَعًا وَّمِمَّا
رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ﴿١٦﴾ فَلَا تَعْلَمُ نَفْسٌ مَّآ اُخْفِيَ لَهُمْ مِّنْ قُرَّةِ
اَعْيُنٍ جَزَآءًۢ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿١٧﴾ اَفَمَنْ كَانَ مُؤْمِنًا كَمَنْ كَانَ
فَاسِقًا لَا يَسْتَوٗنَ ﴿١٨﴾ اَمَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَلَهُمْ
جَنّٰتُ الْمَاْوٰى نُزُلًا بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿١٩﴾ وَاَمَّا الَّذِيْنَ فَسَقُوْا
فَمَاْوٰىهُمُ النَّارُ كُلَّمَآ اَرَادُوْٓا اَنْ يَّخْرُجُوْا مِنْهَآ اُعِيْدُوْا فِيْهَا وَ
قِيْلَ لَهُمْ ذُوْقُوْا عَذَابَ النَّارِ الَّذِيْ كُنْتُمْ بِهٖ تُكَذِّبُوْنَ ﴿٢٠﴾

منزل ٥

11. మీపై నియమింపఁబడియున్న మృత్యుదేవత మీ ప్రాణము తీయును. మరల మీ ప్రభువు నొద్దకు మీరు
రప్పింపఁబడుదురు అని ఓ ప్రవక్త! పలుకుము. 12. మఱి పాపాత్ములు తమ ప్రభువు సాన్నిధ్యమున తమ తలలు
వంచుకొని నిలిచియుండుట నీవు చూచునపుడు వారి స్థితిని ఆశ్చర్యకరమైనదిగా చూచెదవు. వారు "మా ప్రభువా!
మేము కనుఁగొంటిమి. మఱి వింటిమి. ఇఁక మమ్ము తిరిగి పంపివేయుము. మేము సత్కార్యములు చేయుదుము.
మాకు విశ్వాసము గలిగినది" అని పలుకుదురు. 13. మఱి మేము కోరియుంటిమేని ప్రతి మనుజునకును వాని
మార్గము బోధించియుందుము. కాని "నేనుజిన్నాతులతోను, మానవులతోను, నరకమును నింపివేయుదును" అనునట్టి
నా మాట స్థిరమైనది. 14. ఇఁక మీరు ఈ దినముయొక్క దర్శనమును మఱచిపోయినందులకు బాధ రుచి చూడుఁడు.
మేము కూడ మిమ్ము మఱచిపోతిమి. మఱి మీరు మీ కర్మల ఫలితమునకుఁగాను శాశ్వతమైన బాధ రుచి చూడుఁడు.
15. మా వాక్యములు బోధింపఁబడునపుడు ఎవరు సాష్టాంగ నమస్కారములు చేసి తమ ప్రభువు పవిత్రను స్తోత్రమును
కొనియాడుచు గర్వము వహింపకయున్నారో వారు మా వాక్యములను నమ్ముదురు. 16. పడకల నుండి వారి ప్రక్కలు
వేఱుగానుండుచు వారు తమ ప్రభువును భయముతోను ఆశతోను ప్రార్థింతురు. మఱి మేము వారికి నొసంగినదాని
నుండి ఖర్చు చేయుదురు. 17. కావున ఇట్టివారికిఁగాను రహస్యముగానున్న కన్నుల పండుగ ఎవ్వరికిని దెలియదు.
ఇది వారు చేయుచున్న దానికిఁగాను ఫలితమున్నది. 18. మఱేమి విశ్వసించిన యాతఁడు అవిధేయునితో సరిసమానుఁడు
అగునా! వారు సరిసమానులు కానేరరు. 19. ఎవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో వారికి వారు చేయుచున్న
కర్మల ఫలితముగా స్వర్గనివాసము ఆతిథ్యముగా లభించును. 20 మఱెవరు అవిధేయులైరో వారి నివాసము
అగ్నియున్నది. అందుండి వారు బయటికి రావలెనని కోరునపుడెల్ల అందే వారు తిరిగి నెట్టఁబడుదురు. మీకు ఏ
నరకాగ్ని బాధను గూర్చి తిరస్కరించుచుంటిరో దాని రుచి చూడుఁడు అని వారితోఁ జెప్పఁబడును.

21. వల-నుజీ-ఖేన్నహుమ్-మినల్-తేజా-బిల్-అద్నా-
దూనల్-తేజాబిల్-అక్‌బరి-ల-తేల్లహుమ్-యర్-జిఊన్.
22. వ-మన్-అజ్-లము-మిమ్మన్-జుక్కిర-బి-ఆయాతి-
రబ్బిహీ-సుమ్మఅత్-రజ-తేన్-హా-ఇన్నా-మినల్-ముజ్-
రిమీన-మున్-తఖీమూన్. 23. వల-ఖద్-అతైనా-మూసల్-
కితాబ-ఫలా-తకున్-ఫీ-మిర్యతిమ్-మిల్-లిఖా-ఇహీ-వ-
జతేల్నాహు-హుదల్-లి-బనీ-ఇస్రాఈల. 24. వ-జఅల్నా-
మిన్-హుమ్-అఇమ్మతన్-యహ్-దూన-బి-అమ్-రినా-
లవ్మా-సేబరూ-వకానూ-బిఆయాతి-నా-యూఖినూన్. 25.
ఇన్న-రబ్బక-హువ-యఫ్-సిలు-బైనహుమ్-యౌమల్-
ఖియామతి-ఫీమా-కానూ-ఫీహి-యఖ్-తలిఫూన్. 26. అవ-
లమ్-యహ్‌ది-లహుమ్-కమ్-అహ్-లక్నా-మిన్-ఖబ్-
లిహిమ్-మినల్-ఖురూని-యమ్-షూన-ఫీ-మసాకిని-
హిమ్-ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయాతిన్-అఫలా-యస్-మ
ఊన్. 27. అవ-లమ్-యరౌ-అన్నా-నసూఖుల్-మా-అ-
ఇలల్-అర్-జిల్-జురుజి-ఫ-నుఖ్-రిజు-బిహీ-జర్-అన్-
తాకులు-మిన్-హు-అన్-ఆముహుమ్-వ-అన్ఫుసుహుమ్-
అఫలా-యుబ్-సేరూన్. 28. వ-యఖూలూన-మతా-
హాజల్-ఫత్-హు-ఇన్-కున్తుమ్-సాది-ఖీన్. 29. ఖుల్-
యౌమల్-ఫత్హి-లా-యన్-ఫ ఉల్-లజీన-కఫరూ-
ఈమానుహుమ్-వలా-హుమ్-యున్జరూన్. 30. ఫ-అత్-
రిజ్-అన్-హుమ్-వన్తజిర్-ఇన్నహుమ్-మున్త-జిరూన్.

اتل مآاوحی ۲۱ ۴۱۸ السجدة ۳۲

وَلَنُذِيقَنَّهُم مِّنَ الْعَذَابِ الْأَدْنَىٰ دُونَ الْعَذَابِ
الْأَكْبَرِ لَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿٢١﴾ وَمَنْ أَظْلَمُ مِمَّن ذُكِّرَ
بِآيَاتِ رَبِّهِ ثُمَّ أَعْرَضَ عَنْهَا ۚ إِنَّا مِنَ الْمُجْرِمِينَ مُنتَقِمُونَ ﴿٢٢﴾ ع ۲ ۱۱ ۱۵
وَلَقَدْ آتَيْنَا مُوسَى الْكِتَابَ فَلَا تَكُن فِي مِرْيَةٍ
مِّن لِّقَائِهِ ۖ وَجَعَلْنَاهُ هُدًى لِّبَنِي إِسْرَائِيلَ ﴿٢٣﴾ وَ
جَعَلْنَا مِنْهُمْ أَئِمَّةً يَهْدُونَ بِأَمْرِنَا لَمَّا صَبَرُوا ۖ وَ
كَانُوا بِآيَاتِنَا يُوقِنُونَ ﴿٢٤﴾ إِنَّ رَبَّكَ هُوَ يَفْصِلُ بَيْنَهُمْ
يَوْمَ الْقِيَامَةِ فِيمَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿٢٥﴾ أَوَلَمْ يَهْدِ لَهُمْ
كَمْ أَهْلَكْنَا مِن قَبْلِهِم مِّنَ الْقُرُونِ يَمْشُونَ فِي مَسَاكِنِهِمْ ۚ
إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ ۖ أَفَلَا يَسْمَعُونَ ﴿٢٦﴾ أَوَلَمْ يَرَوْا أَنَّا نَسُوقُ
الْمَاءَ إِلَى الْأَرْضِ الْجُرُزِ فَنُخْرِجُ بِهِ زَرْعًا تَأْكُلُ مِنْهُ
أَنْعَامُهُمْ وَأَنفُسُهُمْ ۖ أَفَلَا يُبْصِرُونَ ﴿٢٧﴾ وَيَقُولُونَ مَتَىٰ
هَٰذَا الْفَتْحُ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٢٨﴾ قُلْ يَوْمَ الْفَتْحِ لَا يَنفَعُ
الَّذِينَ كَفَرُوا إِيمَانُهُمْ وَلَا هُمْ يُنظَرُونَ ﴿٢٩﴾ فَأَعْرِضْ
عَنْهُمْ وَانتَظِرْ إِنَّهُم مُّنتَظِرُونَ ﴿٣٠﴾ ع ۳ ۸ ۱۶

منزل ۵

21. మఱియు వారు మానుకొనుటకుఁగాను ఘోరబాధకు ముందు తప్పక కొద్ది బాధ రుచి వారికి చూపుదుము. 22.
ఎవఁడు తనకు ప్రభువు వాక్యములు బోధింపఁబడగా వాని నుండి ముఖము త్రిప్పుకొనిపోయెనో వానికంటె నెక్కుడు
దుర్మార్గుఁ డెవఁడు కలఁడు? తప్పక మేము ఇట్టి పాపాత్ములతో బదులు తీసికొందుము. 23. మఱియు మేము
మూసాకు గ్రంథమునొసంగితిమి. కావున నీకు ఖురాను లభించు విషయములో నీవు సందేహము వహింపకుము.
మఱియు దానిని (మూసా గ్రంథమును) ఇస్రాయీలియులకుఁగాను సన్మార్గము చూపునదిగాఁజేసితిమి. 24. మఱియు
వారు సహించియుండినపుడు మా సెలవుచే సన్మార్గము చూపునట్టి (మత) నాయకులను వారిలోఁజేసితిమి. మఱి
వారు మా వాక్యములందు విశ్వాసము గలిగిన వారుగా నుండిరి. 25. వారు ఏ విషయమందు భేదాభిప్రాయము
గలిగియుండిరో దానిఁగూర్చి వారి మధ్య తీర్పు దినమందు తప్పక నీ ప్రభువు తీర్పు చేయును. 26. ఏమి వీరికి
పూర్వము మేము అనేక సంఘములనునాశము చేసి యున్నటి విషయము వారికి సన్మార్గము చూపలేదా! వీరు వారి
నివాస స్థలములలో వచ్చుచుపోవుచున్నారు. నిశ్చయముగా నిందు సూచనలున్నవి. ఏమి వీరు వినుట లేదా! 27.
మేము నీళ్లను ఎండిపడియుండు నేలలో నంపి దాని వలన పైరు ఉత్పత్తి చేయుచున్నాము. దానిని వారి పశువులును
వారును తినుచున్నారు అనునది వారు చూడలేదా! మఱేలవారు గమనింపరు? 28. మఱి వీరు "మీరు సత్యవంతులే
అయినచో ఈ తీర్పు ఎపుడు గలుగును" అని పలుకుదురు. 29. తీర్పు దినమునందు తిరస్కరించినట్టి వారి విశ్వాసము
వారికి పనికిరాదు. మఱి వారికి గడువు నొసంగఁబడదు అని ఓ ప్రవక్త పలుకుము. 30. కావున నీవు వీరి విషయము
వదలుకొనుము. మఱి నీవు వేచియుండుము. వారును వేచియుందురు.

## సూరయె అహ్జాబ్ మదనీ రుకూ-9, ఆయతెః- 73.

బిస్మిల్లా హిఱ్ఱహ్మానిఱ్ఱహీమ్.

1. యా-అయ్యు-హన్-నబి-య్యుత్-తఖిల్లాహ-వలా-తు-
త్రి-ఇల్-కాఫిరీన-వల్-మునా-ఫి-ఖీన-ఇన్నల్లాహకాన-
తలీమన్-హేకీమా. 2. వత్-తబిత్-మా-యూ-హే-ఇలైక-
మిర్-రబ్బిక-ఇన్నల్లాహ-కాన-బిమా-తత్-మలూన-ఖబీరా.
3. వత-వక్కల్-అలల్లాహి-వకఫా-బిల్లాహి-వకీలా. 4. మా-
జతేలల్లాహు-లి-రజులిమ్-మిన్-ఖల్-బైని-ఫీజౌఫిహీ-
వమా-జతేల-అజ్-వాజకుముల్-లా ఈ-తుజా-హిరూన-
మిన్‌హున్న-ఉమ్మహాతి కుమ్-వమా-జతేల-అద్ఇ-
యాఅకుమ్-అబ్-నాఅకుమ్-జాలికుమ్-ఖౌలుకుమ్-బి-
అఫ్-వాహికుమ్-వల్లాహు-యఖూలుల్-హేఖ్-ఖ-వహువ-
యహ్-దిస్-సబీల్. 5. ఉద్-ఊ-హుమ్-లి-ఆబా-ఇహిమ్-
హువఅఖ్-సతు-ఇన్‌దల్లాహి-ఫఇల్-లమ్-తత్-లమూ-
ఆబా-అహుమ్-ఫ-ఇఖ్-వానుకుమ్-ఫిద్-దీని-వ-మవా-
లీకుమ్-వలైస-అలైకుమ్-జునా-హున్-ఫీమా-అఖ్-తే-
తుమ్-బిహీ-వలాకిమ్-మా-తతేమ్మ-దత్-ఖులూబుకుమ్-
వకానల్లాహు-గఫూ-రర్-రహీమా. 6. అన్-నబియ్యు-ఔలా-
బిల్-మూమినీన-మిన్-అన్-ఫుసిహిమ్-వఅజ్‌వాజుహూ-
ఉమ్మ-హాతు హుమ్-వ ఉలుల్-అర్-హామి-బత్-జుహుమ్-
ఔలా-బి-బత్-జిన్-ఫీ-కితా-బిల్లాహి-మినల్-మూమినీన-
వల్-ముహా-జిరీన-ఇల్లా-అన్-తఫ్-అలూ-ఇలా-ఔలియా-
ఇకుమ్-మత్-రూ-ఫన్-కాన-జాలిక-ఫిల్-కితాబి-
ముస్‌తూరా.



سُوْرَۃُ الْاَحْزَابِ مَدَنِیَّۃٌ وَّھِیَ ثَلٰثٌ وَّسَبْعُوْنَ اٰیَۃً وَّتِسْعُ رُکُوْعَاتٍ

بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ ○

یٰۤاَیُّھَا النَّبِیُّ اتَّقِ اللّٰہَ وَلَا تُطِعِ الْکٰفِرِیْنَ وَالْمُنٰفِقِیْنَ ؕ اِنَّ
اللّٰہَ کَانَ عَلِیْمًا حَکِیْمًا ۝۱ وَّاتَّبِعْ مَا یُوْحٰۤی اِلَیْکَ مِنْ رَّبِّکَ ؕ
اِنَّ اللّٰہَ کَانَ بِمَا تَعْمَلُوْنَ خَبِیْرًا ۝۲ وَّتَوَکَّلْ عَلَی اللّٰہِ ؕ وَکَفٰی بِاللّٰہِ
وَکِیْلًا ۝۳ مَا جَعَلَ اللّٰہُ لِرَجُلٍ مِّنْ قَلْبَیْنِ فِیْ جَوْفِہٖ ۚ وَمَا جَعَلَ
اَزْوَاجَکُمُ الّٰٓیِٴْ تُظٰھِرُوْنَ مِنْھُنَّ اُمَّھٰتِکُمْ ۚ وَمَا جَعَلَ اَدْعِیَآءَکُمْ
اَبْنَآءَکُمْ ؕ ذٰلِکُمْ قَوْلُکُمْ بِاَفْوَاھِکُمْ ؕ وَاللّٰہُ یَقُوْلُ الْحَقَّ وَھُوَ
یَھْدِی السَّبِیْلَ ۝۴ اُدْعُوْھُمْ لِاٰبَآئِھِمْ ھُوَ اَقْسَطُ عِنْدَ اللّٰہِ ۚ
فَاِنْ لَّمْ تَعْلَمُوْۤا اٰبَآءَھُمْ فَاِخْوَانُکُمْ فِی الدِّیْنِ وَمَوَالِیْکُمْ ؕ وَ
لَیْسَ عَلَیْکُمْ جُنَاحٌ فِیْمَاۤ اَخْطَاْتُمْ بِہٖ ۙ وَلٰکِنْ مَّا تَعَمَّدَتْ قُلُوْبُکُمْ ؕ
وَکَانَ اللّٰہُ غَفُوْرًا رَّحِیْمًا ۝۵ اَلنَّبِیُّ اَوْلٰی بِالْمُؤْمِنِیْنَ مِنْ
اَنْفُسِھِمْ وَاَزْوَاجُہٗۤ اُمَّھٰتُھُمْ ؕ وَاُولُوا الْاَرْحَامِ بَعْضُھُمْ اَوْلٰی
بِبَعْضٍ فِیْ کِتٰبِ اللّٰہِ مِنَ الْمُؤْمِنِیْنَ وَالْمُھٰجِرِیْنَ اِلَّاۤ اَنْ
تَفْعَلُوْۤا اِلٰۤی اَوْلِیٰٓئِکُمْ مَّعْرُوْفًا ؕ کَانَ ذٰلِکَ فِی الْکِتٰبِ مَسْطُوْرًا ۝۶



అమిత దయగల వాడును ప్రేమించువాడునగు అల్లాః పేర

సూరయె అహ్జాబ్ 33, మదనీ 73 వాక్యములు

1. ఓ ప్రవక్త! దేవునికి భయపడుము. అవిశ్వాసుల యొక్కయు వంచకుల యొక్కయు మాటవినకుము. నిశ్చయముగా దేవుఁడు సర్వము తెలిసినవాఁడును, వివేచనాపరుఁడును. 2. నీ ప్రభువు నుండి నీ యొద్దకు వచ్చు సందేశమును అనుసరింపుము. మీరందఱు చేయు కర్మలన్నియు దేవునికి బాగుగాఁదెలియును. 3. మఱి నీవు దేవునిపై నాధారపడియుండుము. మఱి కార్యము సిద్ధించుటకు దేవుఁడే చాలును. 4. దేవుఁడు ఏ మనుజుని లోపలను రెండు హృదయముల నుంచలేదు. మఱి మీరు మీ భార్యలను తల్లులు అని పలికినంతనే దేవుఁడు వారిని మీకు తల్లులుగాఁజేయలేదు. మరి మీ దత్తకుమారులను మీకు (సొంత) పుత్రులుగా జేయలేదు. ఇది మిరు మీ నోటితో పలుకు మాటలు మాత్రమే. మఱి దేవుఁడు సత్యము పలుకును. మఱి ఆతఁడే సన్మార్గము చూపును. 5. దత్త కుమారులను వారి తండ్రుల సంబంధముతో పిలువుఁడు. ఇదియే దేవుని యొద్ద చాల న్యాయమైనది. మఱి వారి తండ్రులను మీ రెఱుంగనిచో వారు మీ మతసహోదరులును, మఱి మీ స్నేహితులును, మఱి మీరు పొరపాటు పడిన దాని విషయము మీకు పాపము లేదు. కాని హృదయ పూర్వకము గాఁజేసిన దానిలోనున్నది. మఱి దేవుఁడు క్షమించువాఁడును దయాళువును. 6. ప్రవక్తకు ముసల్మానులతో వారి యాత్మల కంటె నెక్కువ సంబంధము గలదు. మఱి ఆతని భార్యలు ముసల్మానులకు తల్లులు. మఱియు దేవుని గ్రంథములో బంధువులు, ఇతర ముసల్మానుల కంటెను ముహాజిర్ల కంటెను. ఎక్కువగా పరస్పర సంబంధము గల వారలుగా నున్నారు. కాని మీరు మీ స్నేహితులకు మేలుచేయఁగోరినచో చేయవచ్చును. ఇది గ్రంథములో వ్రాయబడియున్నది.

7. వ ఇజ్-అఖజ్నా-మినన్-నబియ్యీన-మీసా-ఖహుమ్-వ-మిన్‌క-వమిన్-నూహిన్-వఇబ్రాహీమ-వ-మూసా-వ ఈసబ్ని-మర్యమ-వఅఖజ్నా-మిన్-హుమ్-మీసాఖన్-గలీజా. 8. లి-యస్-అలస్-సాదిఖీన-అన్-సిద్‌ఖిహిమ్-వ-అ-అద్ద-లిల్-కాఫిరీన-అజాబన్-అలీమా. 9. యా-అయ్యు-హల్-లజీన-ఆమనుజ్-కురూ-నిఅ్-మతల్లాహి-అలైకుమ్-ఇజ్-జాఅత్‌కుమ్-జునూదున్-ఫఅర్‌సల్నా-అలైహిమ్-రీహన్-వ-జునూదల్-లమ్-తరౌహా-వకానల్లాహు-బిమా-తఅ్-మలూన-బసీరా. 10. ఇజ్-జాఊకుమ్-మిన్-ఫౌఖి-కుమ్-వమిన్-అస్-ఫల-మిన్‌కుమ్-వఇజ్-జాగతిల్ అబ్-సారు-వ-బల-గలతిల్-ఖులూ-బుల్-హనా-జిర-వ-తజున్నూన-బిల్లాహి జ్-జునూనా. 11. హునాలి కబ్-తులియల్-మూమినూన-వ-జుల్-జిలూ-జిల్-జాలన్-షదీదా. 12. వ ఇజ్-యఖూలుల్-మునాఫిఖూన వల్లజీన-ఫీ-ఖులూ-బిహిమ్-మరజుమ్-మా-వఅద-నల్లాహు వ-రసూలుహూ-ఇల్లా-గురూరా. 13. వ ఇజ్-ఖాలత్‌-తా ఇ-ఫతుమ్-మిన్-హుమ్-యా-అహ్‌ల-యస్‌రిబ-లా-ముఖామ-లకుమ్-ఫర్‌జిఊ-వ-యస్-తాజిను-ఫరీఖుమ్-మిన్-హుమున్-నబియ్యి యఖూలూన-ఇన్న-బుయూతనాఔరతున్-వమా-హియ-బిఔరతిన్-ఇన్-యురీదూన-ఇల్లాఫిరారా. 14. వలౌ-దుఖి-లత్-అలైహిమ్-మిన్-అఖ్-తారిహా-సుమ్మ-సు ఇలుల్-ఫిత్-నత-ల-ఆతౌహా-వమా-తలబ్బసూ-బిహా-ఇల్లా-యసీరా. 15. వలఖద్-కానూ-ఆ-హదుల్లాహ-మిన్-ఖబ్‌లు-లా-యువల్లూనల్-అద్-బార-వకాన-అహ్‌దుల్లాహి-మస్ ఊలా.



وَإِذْ أَخَذْنَا مِنَ النَّبِيِّينَ مِيثَاقَهُمْ وَمِنكَ وَمِن نُّوحٍ وَإِبْرَاهِيمَ
وَمُوسَىٰ وَعِيسَى ابْنِ مَرْيَمَ ۖ وَأَخَذْنَا مِنْهُم مِّيثَاقًا غَلِيظًا ﴿٧﴾
لِّيَسْأَلَ الصَّادِقِينَ عَن صِدْقِهِمْ ۚ وَأَعَدَّ لِلْكَافِرِينَ عَذَابًا أَلِيمًا ﴿٨﴾
يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اذْكُرُوا نِعْمَةَ اللَّهِ عَلَيْكُمْ إِذْ جَاءَتْكُمْ جُنُودٌ
فَأَرْسَلْنَا عَلَيْهِمْ رِيحًا وَجُنُودًا لَّمْ تَرَوْهَا ۚ وَكَانَ اللَّهُ بِمَا تَعْمَلُونَ
بَصِيرًا ﴿٩﴾ إِذْ جَاءُوكُم مِّن فَوْقِكُمْ وَمِنْ أَسْفَلَ مِنكُمْ وَإِذْ
زَاغَتِ الْأَبْصَارُ وَبَلَغَتِ الْقُلُوبُ الْحَنَاجِرَ وَتَظُنُّونَ بِاللَّهِ
الظُّنُونَا ﴿١٠﴾ هُنَالِكَ ابْتُلِيَ الْمُؤْمِنُونَ وَزُلْزِلُوا زِلْزَالًا شَدِيدًا ﴿١١﴾
وَإِذْ يَقُولُ الْمُنَافِقُونَ وَالَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ مَّا وَعَدَنَا
اللَّهُ وَرَسُولُهُ إِلَّا غُرُورًا ﴿١٢﴾ وَإِذْ قَالَت طَّائِفَةٌ مِّنْهُمْ يَا أَهْلَ
يَثْرِبَ لَا مُقَامَ لَكُمْ فَارْجِعُوا ۚ وَيَسْتَأْذِنُ فَرِيقٌ مِّنْهُمُ النَّبِيَّ
يَقُولُونَ إِنَّ بُيُوتَنَا عَوْرَةٌ وَمَا هِيَ بِعَوْرَةٍ ۖ إِن يُرِيدُونَ إِلَّا
فِرَارًا ﴿١٣﴾ وَلَوْ دُخِلَتْ عَلَيْهِم مِّنْ أَقْطَارِهَا ثُمَّ سُئِلُوا الْفِتْنَةَ
لَآتَوْهَا وَمَا تَلَبَّثُوا بِهَا إِلَّا يَسِيرًا ﴿١٤﴾ وَلَقَدْ كَانُوا عَاهَدُوا اللَّهَ
مِن قَبْلُ لَا يُوَلُّونَ الْأَدْبَارَ ۚ وَكَانَ عَهْدُ اللَّهِ مَسْئُولًا ﴿١٥﴾



7. మఱియు మేము ప్రవక్తలతోను నీతోను నూహుతోను ఇబ్రాహీముతోను మర్యము కుమారుఁడగు ఈసాతోను వాగ్దానము పుచ్చుకొంటిమి. మఱి వారితో స్థిరమైన వాగ్దానము తీసికొంటిమి. 8. సత్యవంతులతో వారి సత్యమును గూర్చి ప్రశ్నించుటకుఁగాను దేవుఁడు అట్లు చేసెను. మఱి దేవుఁడు అవిశ్వాసుల కొఱకు దుఃఖకరమైన బాధను సిద్ధపఱచి యున్నాఁడు. 9. ఓ ముసల్మానులారా! సైన్యములు మీపై దండెత్తి వచ్చినపుడు మీపైఁగలిగిన దేవుని అనుగ్రహమును జ్ఞప్తిచేయుఁడు. పిదప మేము వారిపై తుఫాను గాలిని, మీకు కనఁబడని సైన్యములను పంపితిమి. మఱి దేవుఁడు మీరు చేయు దానిని చూచుచున్నాడు. 10. అపుడు వారు పైతట్టు నుండియును క్రింది తట్టు నుండియు మీపై దండెత్తి వచ్చిరి. మఱియు అపుడు కన్నులు తిరిగి పోసాగెను. మఱి గుండెలు గొంతు వఱకు రాసాగెను. మఱి మీరు దేవుని విషయము పలు విధములుగా యూహలు చేయుచుంటిరి. 11. ఆ సమయమందు విశ్వాసులు పరీక్షింపఁబడిరి. మఱి చాల కఠినముగా కంపింపఁబడిరి. (విదిలింపబడిరి) 12. మఱియు అపుడు వంచకులును ఎవరి హృదయములలో రోగముండెనో వారును దేవుఁడును ఆతని ప్రవక్తయును మాతో చేసియుండిన వాగ్దానము మోసము మాత్రమే అని పలుకసాగిరి. 13. మఱియు అపుడు వారిలో కొందఱు జనులు "ఓ యస్‌రిబు వారలార! మీరు నిలుచుట యుక్తముగాదు. కావున మీరు (ఇండ్లకు) తిరిగి పొండు" అని పలుకసాగిరి. మఱియు వారిలో కొందఱు ప్రజలు ప్రవక్తతో సెలవునడుగుచు మా యిండ్లు బద్రముగా లేవు అని పలుకుచుండిరి. మఱి అవి బద్రముగా లేకయుండలేదు. వారు పాఱిపోవలెననియే కోరుచుండిరి. 14. మఱియు మదీనాలో దాని నలుప్రక్కల నుండి ఎవరైన వచ్చి దూరినచో మరల వారు జగడమునకుఁగాను పిలువఁబడినచో దానిని సమ్మతింతురు. అందుకొంతసేపు మాత్రము నిలుతురు. 15. మఱి వారు దీనికి ముందు తాము వీఁపిచ్చి మరలిపోము అని దేవునితో వాగ్దానము చేసియున్నారు. మఱి దేవునితోఁ జేయఁబడిన వాగ్దానమును గూర్చి ప్రశ్న చేయఁబడును.

16. ఖుల్-లన్-యన్-ఫతే-కుముల్-ఫిరా-రు-ఇన్-ఫరర్-తుమ్-మినల్-మౌతి-అవిల్-ఖేత్‌లి-వఇజల్-లా-తుమత్తఊన-ఇల్లా-ఖలీలా. 17. ఖుల్-మన్-జెల్లజీ-యత్-సేముకుమ్-మినల్లాహి-ఇన్-అరాద-బికుమ్-సూఅన్-ఔ-అరాద-బికుమ్-రహ్-మతన్-వలా-యజిదూన-లహుమ్-మిన్-దూనిల్లాహి-వలియ్యన్-వలా-నసీరా. 18. ఖద్-యత్-లముల్లాహుల్-ముతవ్విఖీన-మిన్‌కుమ్-వల్-ఖాఇలీన-లి-ఇఖ్-వానిహిమ్-హలుమ్మ-ఇలైనా-వలా-యాతూనల్-బాస-ఇల్లాహ-ఖలీలా. 19. అషిహ్హతన్-తలై-కుమ్-ఫఇజా-జాఅల్-ఖౌఫు-రఐత-హుమ్-యన్-జురూన-ఇలైక-తదూరుఅత్-యునుహుమ్-కల్లజీ-యుగ్‌షా-తలైహి-మినల్-మౌతి-ఫఇజా-జెహబల్-ఖౌఫు-సలఖూకుమ్-బి-అల్‌సినతిన్-హిదా దిన్-అషిహ్-హేతన్-తలల్-ఖైరి ఉలా-ఇక-లమ్-యుూమి నూ-ఫఅహ్-బతల్లాహు-అత్-మాలహుమ్-వకాన-జాలిక-తలల్లాహి-యసీరా. 20. యహ్-నబూ-నల్-అహ్-జాబ-లమ్-యుజ్‌హబూ-వఇన్-యాతిల్-అహ్-జాబు-యవద్దూ-లౌ-అన్నహుమ్-బాదూన-ఫిల్-అత్-రాబియస్-అలూన-తన్-అంబా-ఇకుమ్ వలౌకానూ ఫీకుమ్-మా-ఖేతలూ-ఇల్లా-ఖలీలా. 21. లఖద్-కాన-లకుమ్-ఫీ-రసూలిల్లాహి- ఉస్వతున్-హేస-నతుల్-లిమన్-కాన-యర్‌జుల్లాహ-వల్-యౌమల్-ఆఖిర-వజకరల్లాహ-కసీరా. 22. వలమ్మా-రఅల్-మూమినూనల్-అహ్-జాబ-ఖాలూ-హాజా-మా-వతేద-నల్లాహు-వ-రసూలుహూ-వసేదఖల్లాహువరసూలుహూ-వమా-జాదహుమ్-ఇల్లా-ఈమానన్‌వ-తస్‌లీమా.

اتل ما اوحی ۲۱ ۴۲۱ الاحزاب ۳۳

قُلْ لَّنْ يَّنْفَعَكُمُ الْفِرَارُ اِنْ فَرَرْتُمْ مِّنَ الْمَوْتِ اَوِ الْقَتْلِ وَاِذًا
لَّا تُمَتَّعُوْنَ اِلَّا قَلِيْلًا ۝۱۶ قُلْ مَنْ ذَا الَّذِيْ يَعْصِمُكُمْ مِّنَ اللّٰهِ اِنْ
اَرَادَ بِكُمْ سُوْٓءًا اَوْ اَرَادَ بِكُمْ رَحْمَةً ؕ وَلَا يَجِدُوْنَ لَهُمْ مِّنْ دُوْنِ
اللّٰهِ وَلِيًّا وَّلَا نَصِيْرًا ۝۱۷ قَدْ يَعْلَمُ اللّٰهُ الْمُعَوِّقِيْنَ مِنْكُمْ وَالْقَآئِلِيْنَ
لِاِخْوَانِهِمْ هَلُمَّ اِلَيْنَا ۚ وَلَا يَاْتُوْنَ الْبَاْسَ اِلَّا قَلِيْلًا ۝۱۸ اَشِحَّةً
عَلَيْكُمْ ۚۖ فَاِذَا جَآءَ الْخَوْفُ رَاَيْتَهُمْ يَنْظُرُوْنَ اِلَيْكَ تَدُوْرُ
اَعْيُنُهُمْ كَالَّذِيْ يُغْشٰى عَلَيْهِ مِنَ الْمَوْتِ ۚ فَاِذَا ذَهَبَ الْخَوْفُ
سَلَقُوْكُمْ بِاَلْسِنَةٍ حِدَادٍ اَشِحَّةً عَلَى الْخَيْرِ ؕ اُولٰٓئِكَ لَمْ يُؤْمِنُوْا
فَاَحْبَطَ اللّٰهُ اَعْمَالَهُمْ ؕ وَكَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ۝۱۹ يَحْسَبُوْنَ
الْاَحْزَابَ لَمْ يَذْهَبُوْا ۚ وَاِنْ يَّاْتِ الْاَحْزَابُ يَوَدُّوْا لَوْ اَنَّهُمْ
بَادُوْنَ فِي الْاَعْرَابِ يَسْاَلُوْنَ عَنْ اَنْۢبَآئِكُمْ ؕ وَلَوْ كَانُوْا فِيْكُمْ مَّا
قٰتَلُوْٓا اِلَّا قَلِيْلًا ۝۲۰ لَقَدْ كَانَ لَكُمْ فِيْ رَسُوْلِ اللّٰهِ اُسْوَةٌ حَسَنَةٌ ۲ ع ۱۸
لِّمَنْ كَانَ يَرْجُوا اللّٰهَ وَالْيَوْمَ الْاٰخِرَ وَذَكَرَ اللّٰهَ كَثِيْرًا ۝۲۱ وَلَمَّا رَاَ
الْمُؤْمِنُوْنَ الْاَحْزَابَ ۙ قَالُوْا هٰذَا مَا وَعَدَنَا اللّٰهُ وَرَسُوْلُهٗ وَ
صَدَقَ اللّٰهُ وَرَسُوْلُهٗ ۫ وَمَا زَادَهُمْ اِلَّآ اِيْمَانًا وَّتَسْلِيْمًا ۝۲۲

منزل ۵

16. "మీరు చావునకును వధనకును (భయపడి) పాఱిపోవుదురేని మీకు పాఱిపోవుట వలన లాభము గలుగదు. అపుడు కూడ మీరు కొన్నాళ్లు మాత్రమే సౌఖ్యములు పొందఁగలరు" అని ఓ ప్రవక్త! పలుకుము. 17. దేవుఁడు మీకుఁ గీడు చేయఁదలచినచో లేక మీకు దయచేయ కోరినచో ఎవఁడు మిమ్ము దేవుని నుండి రక్షింపగలఁడు? మఱి వారు దేవుని వదలి యితరులెవరిని తమకు పోషకులుగా గాని సహాయులుగాఁగాని పొందఁజాలరు." అని ఓ ప్రవక్త! పలుకుము. 18. మీలో నెవరు (ఇతరులను) ఆటంకపఱచుచున్నారో వారిని మఱి తమ సహోదరులతో మీరు మా యొద్దకు రండు అని పలుకుచున్నారో వారిని దేవుఁడు బాగుగ నెఱుంగును. మరి వారు మీ విషయము లోభము వహించి కొంతసేపు మాత్రము యుద్ధమునకు వత్తురు. 19. కావున భయము గలిగినచో ఎవ్వఁడు చావు వలన సొమ్మసిల్లిపోవునో వానివలె వారి కన్నులు తిరిగిపోయి వారు నిన్ను చూచుచుండుట నీవు కనుఁగొందువు. మరల భయము తొలఁగిపోయినచో అపుడు ధనమును ఆసించుచు మీపై నాలుకలు చాచి నిందింతురు. వారు విశ్వాసము వహించినవారు కారు. కావున దేవుఁడు వారి కర్మలను వృథా చేసి వేసెను. మఱియిది దేవునికి సులువైనది. 20. సైన్యములు తిరిగిపోలేదని వారు తలంచుచున్నారు. మఱి ఆ సైన్యములు తిరిగి వచ్చినచో వారు "మేము బయట పల్లెటూర్లలో నుండి మీ వృత్తాంతములు తెలిసికొనుచుండిన బాగుండెడిది" అని కోరుదురు. మఱి వారు మీలో నున్నను కొద్దిగా మాత్రము యుద్ధమాడుదురు. 21. మీలో నెవరు దేవుని యందును తుది దినమునందున ఆశ కలిగి యున్నారో మఱి దేవునిని చాల స్మరించుచున్నారో వారికి ప్రవక్తయందు మంచి మార్గదర్శకము (నమూనా) గలదు. 22. మఱియు ముసల్మానులు, సైన్యములను చూచినపుడు "ఇది మాకు దేవుఁడును ఆతని ప్రవక్తయును చేసియున్న వాగ్దానమున్నది. మఱి దేవుఁడును ఆతని ప్రవక్తయును సత్యము పలికిరి" అని పలుకసాగిరి. మఱియు దాని వలన వారికి విశ్వాసమును విధేయతయును మఱింత హెచ్చాయెను.

23. మినల్-మూమినీన-రిజాలున్-సేదఖూ-మా-ఆ-
హదుల్లాహ-అలైహి-ఫ-మిన్-హుమ్-మన్-ఖజా-నహ్-
బహూ-వమిన్-హుమ్-మన్-యన్-తజిరు-వమా-బద్దలూ-
తబ్-దీలా. 24. లి-యజ్-జీ-యల్లాహుస్-సాదిఖీన-బి-
సిద్-ఖిహిమ్-వయు-అజ్-జిబల్-మునాఫిఖీన-ఇన్-షాఅ-
ఔ-యతూబ-అలైహిమ్-ఇన్నల్లాహ-కాన-గఫూరర్-రహీమా.
25. వ-రద్దల్లాహుల్-లజీన-కఫరూ-బిగైజి-హిమ్-లమ్-
యనాలూ-ఖైరా. వ-కఫల్లాహుల్-మూమినీ-నల్-ఖితాల-
వకానల్లాహు-ఖవియ్యన్-అజీజా. 26. వ-అన్-జలల్-
లజీన-జాహరూ-హుమ్-మిన్-అహ్లిల్-కితాబి-మిన్-
సేయా-సీహిమ్-వఖజెఫ-ఫీఖులూ-బిహి-ముర్-రుఅ్బ-
ఫరీఖన్-తఖ్-తులూన-వ-తాసిరూన-ఫరీఖా. 27. వ-ఔ-
రసకుమ్-అర్-జహుమ్-వ-దియా-రహుమ్-వ-అమ్-
వాలహుమ్-వ-అర్-జల్-లమ్-తతఊహా-వకానల్లాహు-
అలా-కుల్లి-షై ఇన్-ఖదీరా. 28. యా-అయ్యు-హన్-
నబియ్యు-ఖుల్-లి-అజ్-వాజిక-ఇన్-కున్-తున్న-తురిద్-
నల్-హేయా-తద్దున్యా-వ-జీనతహా-ఫ-తఆలైన-ఉమతి
అ్-కున్నవఉసర్రిహ్-కున్న-సరాహన్-జమీలా. 29. వ-ఇన్-
కున్-తున్న-తురిద్-నల్లాహ-వరసూలహూ-వద్-దారల్-
ఆఖిరత-ఫ-ఇన్నల్లాహ-అఅద్ద-లిల్-ముహ్-సినాతి-మిన్-
కున్న-అజ్రన్-అజీమా. 30. యా-నిసా-అన్-నబియ్యి-
మన్-యాతి-మిన్-కున్న-బి-ఫాహిషతిమ్-ముబయ్యి-
నతిన్-యుజాఅఫ్-లహల్-అజాబు-జిఅ్-ఫైని-వకాన-
జాలిక-అలల్లాహి-యసీరా.

انتل ما اوحی ۲۱ ۴۲۲ الاحزاب ۳۳

مِنَ الْمُؤْمِنِيْنَ رِجَالٌ صَدَقُوْا مَا عَاهَدُوا اللّٰهَ عَلَيْهِ فَمِنْهُمْ
مَّنْ قَضٰى نَحْبَهٗ وَمِنْهُمْ مَّنْ يَّنْتَظِرُ وَمَا بَدَّلُوْا تَبْدِيْلًا ﴿۲۳﴾ لِيَجْزِيَ
اللّٰهُ الصّٰدِقِيْنَ بِصِدْقِهِمْ وَيُعَذِّبَ الْمُنٰفِقِيْنَ اِنْ شَآءَ اَوْ
يَتُوْبَ عَلَيْهِمْ اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ﴿۲۴﴾ وَرَدَّ اللّٰهُ الَّذِيْنَ
كَفَرُوْا بِغَيْظِهِمْ لَمْ يَنَالُوْا خَيْرًا وَكَفَى اللّٰهُ الْمُؤْمِنِيْنَ الْقِتَالَ
وَكَانَ اللّٰهُ قَوِيًّا عَزِيْزًا ﴿۲۵﴾ وَاَنْزَلَ الَّذِيْنَ ظَاهَرُوْهُمْ مِّنْ اَهْلِ
الْكِتٰبِ مِنْ صَيَاصِيْهِمْ وَقَذَفَ فِيْ قُلُوْبِهِمُ الرُّعْبَ فَرِيْقًا
تَقْتُلُوْنَ وَتَاْسِرُوْنَ فَرِيْقًا ﴿۲۶﴾ وَاَوْرَثَكُمْ اَرْضَهُمْ وَدِيَارَهُمْ وَ
اَمْوَالَهُمْ وَاَرْضًا لَّمْ تَطَئُوْهَا وَكَانَ اللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرًا ﴿۲۷﴾ ع ۱۹
يٰۤاَيُّهَا النَّبِيُّ قُلْ لِّاَزْوَاجِكَ اِنْ كُنْتُنَّ تُرِدْنَ الْحَيٰوةَ الدُّنْيَا
وَزِيْنَتَهَا فَتَعَالَيْنَ اُمَتِّعْكُنَّ وَاُسَرِّحْكُنَّ سَرَاحًا جَمِيْلًا ﴿۲۸﴾
وَاِنْ كُنْتُنَّ تُرِدْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ وَالدَّارَ الْاٰخِرَةَ فَاِنَّ
اللّٰهَ اَعَدَّ لِلْمُحْسِنٰتِ مِنْكُنَّ اَجْرًا عَظِيْمًا ﴿۲۹﴾ يٰنِسَآءَ
النَّبِيِّ مَنْ يَّاْتِ مِنْكُنَّ بِفَاحِشَةٍ مُّبَيِّنَةٍ يُّضٰعَفْ
لَهَا الْعَذَابُ ضِعْفَيْنِ وَكَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ﴿۳۰﴾

منزل ۵

23. ముసల్మానులలోని పెక్కుమంది పురుషులు తాము దేవునితో చేసిన వాగ్దానమును సత్యపఱచిరి. ఆ పిదప
వారిలో కొందఱు తమ శపథము(కరారు)ను పూర్తి చేసివేసిరి. మఱియు వారిలో కొందఱు వేచుకొనియున్నారు. మఱివారు
కొంచెమైనను తారుమారు చేయలేదు. 24. దేవుఁడు సత్యవంతులకు వారి సత్యమునకు ఫలితమునొసంగుటకు
మఱియు తానుకోరినచో వంచకులను శిక్షించుటకును లేదా వారికి క్షమాపణ కోరుబుద్ధి నొసంగుటకును ఇట్లు
చేసెను. నిశ్చయముగా దేవుడు క్షమించువాఁడును దయాళువును. 25. మఱియు దేవుఁడు అవిశ్వాసులను వారి
కోపముతోనే వారి కేమియు మేలు లభింపకుండ మరలించెను. యుద్ధములో ముసల్మానుల భారము దేవుఁడే
వహించెను. మఱి దేవుఁడు చాల బలిష్ఠుఁడును సర్వశక్తుఁడును. 26. అవిశ్వాసులకు తోడుపడిన గ్రంథము గలవారిని
వారి కోటల నుండి దేవుఁడు దింపెను. మఱి వారి హృదయములలో మిమ్ముఁగూర్చి భయము వేసెను. మీరు
వధింపసాగిరి. మఱి కొందఱిని ఖైదీగా పట్టుకొంటిరి. 27. మఱియు ఆతఁడు వారి భూమికిని వారి యిండ్లకును వారి
సొత్తులకును మిమ్ము స్వామిగాఁ జేసెను. మఱి మీరు మీ పాదములు పెట్టని భూమికిని కూడ మీకు స్వామిగాఁ
జేసెను. మఱి దేవుఁడు సర్వము చేయు శక్తి గలవాఁడు. 28. ఓ ప్రవక్త! నీవు నీ భార్యలతో "మీరు ఇహలోక
జీవితమును దాని అలంకారమును కోరుచున్న యెడల రండు. మీకు కొంత లాభము కలిగింతును. మఱియు
మంచితనముగా మిమ్ము వదలిపెట్టుదును. 29. మఱియు మీరు దేవునిని ఆతని ప్రవక్తకును పరలోకమును కోరుచున్న
యెడల దేవుఁడు మీలో సత్కార్యములు చేయువారికిఁగాని గొప్ప ఫలితము సిద్ధపఱచియున్నాఁడు" అని పలుకుము.
30. ఓ ప్రవక్త భార్యలారా! మీలో ఏ స్త్రీయైనను స్పష్టమైన సిగ్గుమాలిన పనిచేసినచో యామెకు రెండింతలు శిక్ష
విధింపఁబడును. మఱియు నిది దేవునికి చాల సులువైనది.